Regd: No. H 634 Andhra Janatha Hyderabad 4 పేజీలు: 7 నయా పైసలు

సినీమాలో నటించే ఉద్దేశ్యమున్నవారికి ఒక సలహా

హైదరాబాద్‌లో అసెంబ్లీ సీటులో నున్న సారథి స్టూడియో ఎదుట నున్న ఫేమస్ కాంటీన్ ప్రక్కన ఒక కార్యాలయాన్ని మేము తెరిచాము. చిత్రాలలో నటించే ఉద్దేశ్యమున్నవారు అక్కడికి వచ్చి ఎక్స్‌ట్రా నటనటులు ఏజంట్లయిన మమ్ము కలిసి వివరాలను తెలుసుకోండి. జంటనగరాలలో ఇటువంటి ఏజంట్లమని చెప్పి మోసంచేసి డబ్బును తీసుకొనడంతో ఇతరుల మాటలను నమ్మకండి. ఇంతవరకు మాతో సంప్రతించనివారికి నవశక్తివారి చిత్రంలోను, సారథివారి చిత్రంలో నటించే అవకాశాన్ని కల్పించాము. ఈ సదవకాశాన్ని జారవిడువకండి.

ఎస్. బుచ్చేశ్వరరావు, ఏజంట్ ఎస్. చెన్నప్ప, అసిస్టెంట్

RESEARCH, HYDERABAD. RECORDS FILE COPY

ఆంధ్రజనత

200769

సంపాదకుడు: కె. యస్. సుబ్రహ్మణ్యం

తెనుగు భాషలో అపూర్వ ప్రచురణము
పూజా పునస్కారాలకు, కథా కాలక్షేపాలకు
ముచ్చటగా చదివింపులకు
శ్రీమదాంధ్ర భాగవతము
(బమ్మెర పోతనామాత్య ప్రణీతము)
రంగురంగుల బొమ్మలతో, చిత్రములతో, తప్పులులేని
చక్కని ప్రతి అని అందరూ అంటున్నారు.
ఒక సంపుటము రు. 12-0-0. రెండు సంపుటములు రు. 15-0-0
రాయలు అండ్ కో, కడప, మద్రాసు-1

సంపుటి 4 హైదరాబాద్, శుక్రవారం 5-12-1958 సంచిక 153

ప్రస్తుత పంట కాలంలో 20 లక్షల టన్నుల బియ్యం సేకరణ

ప్రభుత్వం సంకల్పించినట్లు ప్రధాని నెహ్రూ సూచన

న్యూఢిల్లీ, డిసెంబర్ 4

ప్రస్తుత పంటకాలంలో 20 లక్షల టన్నుల బియ్యాన్ని నిల్వ చేయటానికి ప్రభుత్వం సంకల్పించుకొన్నదని ప్రధాని నెహ్రూ నేడు ఇక్కడ కాంగ్రెస్ పార్లమెంటరీ సమావేశంలో అన్నట్టు తెలుస్తున్నది.

ప్రొక్యూర్‌మెంట్ ధరను ప్రస్తుతం ఉన్న దానికంటె (మణుగు 15 రూపాయలు) ఎంతమాత్రం హెచ్చించటానికి వీలుపడదని ఆయన అన్నారు.

బియ్యం ఉత్పత్తి చేసే రాష్ట్రాలు కొన్ని ధరను హెచ్చించాలని కోరినాయట.

ధాన్య వ్యాపారంలో ప్రభుత్వ ప్రమేయాన్ని ప్రస్తావించి జాతీయ అభివృద్ధి కౌన్సిల్ చేసిన నిర్ణయాన్ని నెహ్రూ పదేపదే సమర్థించారు. ఆ పథకం నుంచి వెనకడుగు వేయటం ఎన్నిటికీ జరగదని ఘంటాపథంగా ఆయన అన్నారట.

నిల్వ చేయదలుచుకొన్న 20 లక్షల టన్నుల బియ్యాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలఉభయులపద్దుమీద సేకరించటం జరుగుతుందని నెహ్రూ అన్నట్టు తెలుస్తున్నది.

డి. బి. ఆర్. మిల్లుల మూసివేత

అసెంబ్లీలో రెవెన్యూ మంత్రి ప్రకటన

హైదరాబాద్, డిసెంబర్ 4

హైదరాబాద్‌లోని డి.బి.ఆర్.మిల్లు తగినంత బొగ్గు సరఫరా కాకపోవటం వల్ల తాత్కాలికంగా, అక్టోబర్ 30 వ తేదీ నుంచి మూసివేయబడినాయని రెవెన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావు గారు నేడు శాసన సభలో తెలియపరిచారు.

స్వతంత్ర పక్ష నాయకుడు శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్యగారు పై మిల్లు వ్యవహారాలను గురించిన సమాచారం అడిగిన సందర్భంలో పై ప్రకటన చేయటం జరిగింది.

సమాచారాన్ని తెలియపరుస్తూ శ్రీ వెంకటరావుగారు అక్టోబరులో ఆ మిల్లులు మూసివేయబడటం వల్ల 16 వందల మంది కార్మికులు తాత్కాలికంగా నిరుద్యోగులు కావటం జరిగిందన్నారు. నెలకు 23,25 తేదీల మధ్య తగినంత బొగ్గు లభించకపోవటం వల్ల తిరిగి మిల్లులు మూసివేయబడినాయనీ, ఈ సందర్భంలో 300 మంది కార్మికులకు పనిలేకపోవటం జరిగిందనీ కూడా వెల్లడి చేశారు.

ఈ సందర్భంలో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ జి. ఎల్లమందారెడ్డి ఒక వాయిదా తీర్మానాన్ని ప్రవేశపెట్టాడు. దాన్ని స్పీకర్ నిరాకరించారు.

బిల్లాబోర్డు స్పెషల్ ఆఫీసర్ల కాలపరిమితి

మరొక ఏడాది వరకు పొడిగించే బిల్లుకు ఎగువ సభ ఆమోదం

హైదరాబాద్, డిసెంబర్ 4

ఆంధ్రప్రదేశ్ ఎగువసభ నేడు రెండు బిల్లులను ఆమోదించింది. అందులో ఒకటి నాగార్జున సాగర్ ప్రాజెక్టు (భూముల స్వాధీనం-ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు. ఈ బిల్లుద్వారా, నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు సంబంధించిన భూములను, ఆంధ్ర ప్రాంతంలో ఉన్న వాటిని, స్వాధీన పరచుకునే విషయంలో ప్రస్తుతం అమలు జరుపబడుతున్న చట్టాన్ని తెలంగాణాలోని రెండు జిల్లాలకు కూడా వర్తింప చేయటం జరుగుతుంది.

రెండవ బిల్లు మద్రాసు జిల్లాబోర్డుల (సవరణ)కు సంబంధించిన ఆంధ్రప్రదేశ్ సవరణ బిల్లు ఆంధ్ర ప్రాంతంలో రద్దు చేయబడిన జిల్లాబోర్డుల వ్యవహారాలను ప్రస్తుతం నిర్వహిస్తున్న ప్రత్యేకాధికారుల (స్పెషల్ ఆఫీసర్ల) అధికార కాల పరిమితిని 1958 డిసెంబర్ 10 వ తేదీ నుంచి మరొక ఏడాది పాటు పొడిగించటానికి ఇది ఉద్దేశింపబడినది.

మొదటి బిల్లును ప్రవేశ పెడుతూ, ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖా మంత్రి శ్రీ జె. వి. నరసింగరావుగారు, నాగార్జున సాగర్ ప్రాజెక్టు భూముల స్వాధీనానికి సంబంధించిన ఆంధ్ర ప్రాంతపు చట్టాన్ని తెలంగాణాకు కూడా వర్తింప చేయాలని 1953 లోనే సూచింపబడినదనీ, అది ఈనాడు జరుగుతున్నదనీ తెలియపరిచారు.

ఆ బిల్లు మీద, కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఆరుట్ల లక్ష్మీనరశింహారెడ్డిగారు మాట్లాడుతూ, నాగార్జున సాగర్ రిజర్వాయర్ ద్వారా జల

(మిగతా 4వ పేజీలో)

నాసర్, టిటో సమావేశం

బెల్గ్రేడ్, డిసెంబర్ 4

యుగోస్లావియా అధ్యక్షుడు టిటో రేపు పోర్ట్‌సైడ్ వద్ద అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్‌ను కలుసుకొంటున్నారని నేడు ఇక్కడ ప్రకటించబడినది.

గోవధను వెంటనే నిషేధించాలి

ప్రభుత్వానికి సికింద్రాబాద్ కార్పొరేషన్ విజ్ఞప్తి

హైద్రాబాద్, డిసెంబర్ 4

రాష్ట్రంలో గోవధ నిషేధంపై వెంటనే శాసనం చేయాలని ప్రభుత్వానికి నేడు సికింద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ విజ్ఞప్తి చేసినది.

ఇందుకు సంబంధించి డిప్యూటీ మేయర్ శ్రీ మహమ్మద్ సిద్దిక్ ప్రతిపాదించిన తీర్మానాన్ని కార్పొరేషన్ నేటి సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదించినది.

కొలంబియా ప్రభుత్వంపై కుట్ర

దేశం అంతటా సైనిక నిఘా

బోగట్, కొలంబియా, డిసెంబర్ 4

ప్రస్తుతం అధికారంలో ఉన్న లిబరల్ ప్రభుత్వాన్ని పడగొట్టటానికి కుట్ర జరగటం, ఆ సందర్భంగా మాజీ నియంత జనరల్ గస్టావో రోజాస్ పినిల్లా అరెస్టు కాబడటం, వీటిని పురస్కరించుకొని కొలంబియా అంతటా నేడు సైనిక ఆక్రమణక్రింద ఉంచబడినది.

తిరుగుబాటు వర్గీయులపై వెంటనే క్రమ శిక్షణ చర్యలు

జరుగుతున్న వ్యవహారాలన్నిటినీ అధిష్ఠాన వర్గానికి తెలియజేయటానికి రాష్ట్ర కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నిర్ణయం

హైదరాబాద్, డిసెంబర్ 4

తిరుగుబాటు కాంగ్రెస్‌వాదులపై తగిన క్రమశిక్షణ చర్యలు గైకొనటానికిగాను వారు సాగిస్తున్న వ్యవహారాలన్నిటినీ ఉన్నవి ఉన్నట్టుగా అఖిల భారత కాంగ్రెస్ సంఘానికి తెలియజేయటానికి ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ కార్యవర్గం నేడు ఇక్కడ ఒక సమావేశంలో నిశ్చయించినది.

డాక్టర్ చెన్నారెడ్డి నాయకత్వాన తిరుగుబాటు వర్గం గ్రూపు సమావేశం జరపటం తీవ్రమైన విషయంగా కార్యవర్గం భావించినది.

డాక్టర్ చెన్నారెడ్డి అధ్యక్షతన తిరుగుబాటు కాంగ్రెస్ వాదులు గత ఆదివారంనాడు ప్రత్యేకగిర్జీ కోర్టులో సమావేశమై, శ్రీ సంజీవరెడ్డి మంత్రివర్గంపై జిల్లా, తాలూకా స్థాయిలలో వ్యతిరేక ప్రచారం సాగించటానికి నిశ్చయించిన విషయం పాఠకులకు విదితమే.

పార్టీ సభ్యుడైన డాక్టర్ చెన్నారెడ్డి చర్యను కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ కార్యవర్గం ఒక తీర్మానంలో అధిక్షేపించినది. అసెంబ్లీలోని పార్టీ సభ్యులను విడిగా సమావేశపరచి, సమావేశం తీర్మానాలను పత్రికలకు విడుదలచేయటం పట్ల తీర్మానంలో తీవ్ర ఆక్షేపణ తెలియజేయ బడినది. శ్రీ చెన్నారెడ్డి, మరికొద్దిమంది తిరుగుబాటు వర్గీయులు ఇలా క్రమ శిక్షణ విరుద్ధమైన చర్యలను కొనసాగిస్తుండటంవల్ల రాష్ట్రంలోనేగాక దేశమంతటిలోనూ, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులన్నింటికీ విలువలేకుండా పోతుందని తీర్మానంలో ప్రకటించబడినది. క్రమశిక్షణ విరుద్ధ చర్యలను గూర్చి ఇదివరకే ఎ. ఐ. సి. సి. కి తెలియజేయబడినది. సంవత్సరం సుంచీ పర్యాదులు అపరిష్కృతంగా ఉండిపోయినవి. అందువల్ల ప్రస్తుతం తిరుగుబాటువర్గంవ్యవహారాలన్నింటినీ ఉన్నవి ఉన్నట్టుగా అధిష్ఠానవర్గానికి నివేదించి, వెంటనే క్రమశిక్షణ చర్యలను గైకొని కాంగ్రెస్ ప్రతిష్ఠను కాపాడవలసిందిగా అఖిల భారత కాంగ్రెస్ కమిటీకి విజ్ఞప్తి చేయటానికి సమావేశం నిశ్చయించినది.

ముఠా తత్వానికి అధికార పక్షంవారే కారకులు

చెన్నారెడ్డి ప్రత్యారోపణ

హైదరాబాద్, డిసెంబర్ 4

కాంగ్రెస్‌లో ముఠాతత్వం ప్రబలటానికి ముఖ్య మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, అఖిల భారత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగార్లే కారకులని తిరుగుబాటు కాంగ్రెస్ వర్గం నాయకుడు డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి నేడు ఆరోపించారు.

కాంగ్రెస్ వాదులు ముఠా సమావేశాలు జరపటం అక్రమమని ఇటీవల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు చేసిన వ్యాఖ్యను పురస్కరించుకొని

(మిగత 4 వ పేజీ)

మలయా, ఇండోనీషియాలలో రాష్ట్రపతి పర్యటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 3

మలయా, ఇండోనీషియాలలో రెండు వారాల పాటు పర్యటించటానికిగాను రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ నేటి సాయంత్రం ఇక్కడినుంచి బైల్దేరినారు. కలకత్తా వెళ్ళి డిసెంబర్ 8వ తేదీన ఆయన విమానంలో కౌలాలంపూర్ చేరతారు. విమానాశ్రయంవద్ద రాష్ట్రపతికి ప్రధాని నెహ్రూ, తదితర ప్రముఖులు ఘనమైన వీడ్కోలు ఇచ్చారు.

విమాన ప్రమాదంలో ఇద్దరి మరణం

కలకత్తా, డిసెంబర్ 4

బీహార్ ఫ్లయింగ్ క్లబ్‌కు సంబంధించిన ఒక విమానం నేటి సాయంత్రం ఇక్కడికి 8 మైళ్ళ దూరంలో ఉన్న ఛిల్ బిలీ గ్రామంవద్ద నేలకూలి పైలెట్, ఒక ప్రయాణికుడు చనిపోయారు. విమానం టెస్ట్ ఫ్లైట్‌లో ఉన్నది.

బొంబాయి, డిసెంబర్ 3

నాగపూర్ వద్ద రామ్‌టేక్‌లో మహాకవి కాళిదాసుకు ఒక స్మారకచిహ్నం నెలకొల్పబడుతుంది.

అధికార భాషగా తెలుగు వినియోగంలో సాధకబాధకాలు

ప్రత్యేకాధికారి నియామకానికి ముఖ్యమంత్రి సమ్మతి

హైదరాబాద్, డిసెంబర్ 4

ఆంధ్ర ప్రదేశ్ అధికార భాషగా తెలుగును ప్రవేశపెట్టే విషయం పరిశీలించే నిమిత్తం ఒక ప్రత్యేకాధికారిని నియమించటానికి ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు నేడు అంగీకరించారు.

తెలుగును అధికార భాషగా ప్రవేశపెట్టాలని కోరుతూ స్వతంత్ర పక్ష నాయకుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు ప్రతిపాదించిన బిల్లుకు ముఖ్య మంత్రి పై విధంగా సమాధానమివ్వటం జరిగింది.

ఆ సందర్భంలో ముఖ్య మంత్రి ఇంకా ఇలా అన్నారు:

"ఇది చాలా జటిలమైన విషయం. అధికార భాషగా తెలుగును వెంటనే ప్రవేశపెట్టడానికి చాలా సాధకబాధకాలున్నాయి. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వోద్యోగాలలో తెలుగు భాష రాని అధికారు లెందరో ఉన్నారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వోద్యోగాలలో లీనం చేసుకోబడిన తెలంగాణా ప్రాంతం అధికార్లు చాలా మంది తెలుగు రానివారే. అదే కాకుండా, తెలుగు టైప్ రైటర్లు మొదలైన పరికరాలు లేకపోవటం వల్ల వెంటనే తెలుగును అధికార భాష చేయటం చాలాకష్టం."

బిల్లు ముఖ్యోద్దేశం తమకు నచ్చినదని, అయినా తాము దాన్ని అంగీకరించలేకుండా ఉన్నామని ముఖ్య మంత్రి అన్నారు.

అనంతరం శ్రీ గోపాలకృష్ణయ్యగారు అదే విషయం మీద ప్రవేశపెట్టిన తీర్మానాన్ని అసెంబ్లీ చర్చించింది. తెలుగును అధికార భాషగా ప్రవేశ పెడుతూ వెంటనే ఒక శాసనాన్ని తయారు చేయాలని, ప్రభుత్వ శాఖ లన్నింటిలోను దాన్ని దశలవారీగా అమలు జరిపే ఏర్పాట్లు చేయాలని, ఆ సందర్భంలో ఉర్దూ భాషకు తగిన రక్షణను ఇవ్వాలని ఆతీర్మానం కోరింది.

తమిళ భాషను అధికార భాషగా దశలవారీగా ప్రవేశపెట్టడానికి మద్రాసు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నదని, అలాగే తెలుగు కూడా అధికార భాషగా ప్రకటింపబడటం జరగాలనీ, అలా జరిగే వరకు అది అభివృద్ధి పొందదనీ కూడా శ్రీ గోపాల కృష్ణయ్యగారు అన్నారు. పూర్వం భారత

(మిగతా 4వ పేజీలో)

పార్లమెంటు సభ్యుల వసతి గృహాలలో ఇతరుల నివాసం

ప్రభుత్వం విచారణ జరుపుతున్నట్టు రాజ్యసభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 4

పార్లమెంటు సభ్యులు తమ వసతి గృహాలను ఇతరులకు అద్దెకిస్తున్న సందర్భాలు ప్రభుత్వ దృష్టికి వచ్చాయని, గృహ సౌకర్యాల శాఖ, హౌసింగ్ కమిటీలు విచారణ జరుపుతున్నాయని, త్వరలో చర్యలు గైకొనబడగలవని హౌసింగ్ మంత్రి శ్రీ కె. సి. రెడ్డి నేడు లోక్‌సభలో వెల్లడించారు.

కొన్ని ప్రత్యేక సందర్భాలలో రావని, అంతకు ముందు ప్రధాని శ్రీ నెహ్రూ, శ్రీ భార్గవ ప్రశ్నకు సమాధానంలో అన్నారు.

పార్లమెంట్ సభ్యుల క్వార్టర్లు అద్దెకివ్వబడిన సందర్భాలు పెక్కుకలవని శ్రీమతి యశోదరెడ్డి (కాంగ్రెస్) అన్నారు.

తొమ్మిది నెలలక్రితం పార్లమెంట్ సభ్యుల వసతి గృహాల సర్వే జరిగినదనీ, తత్ఫలితంగా పైపడిన కొన్ని విషయాలపై విచారణ జరుగుతున్నదనీ, చర్యలు గైకొనబడగలవనీ చెబ్బటానికి సహకరిస్తున్నాననీ మంత్రి శ్రీ కె. సి. రెడ్డి అన్నారు.

శ్రీ భూపేష్‌గుప్త: మంత్రుల కోసం బంగళాలను ఎందుకు కేటాయించాలి?

శ్రీ నెహ్రూ: సువిశాలం పొడుగునా మంత్రులు ఢిల్లీలోనే ఉండడం అవసరం. వారి ఆఫీసు కోసం, వసతి కోసం గృహాలు అవసరం.

ప్రశ్న: మంత్రులుగాని, ఉపమంత్రులుగాని క్వార్టర్లను అద్దెకిచ్చిన సందర్భాలున్నాయా?

శ్రీ రెడ్డి: మాదృష్టికి అట్టి విషయాలు రాలేదండీ.

ఇజ్రాయిల్-సిరియా సరిహద్దుపై ఘర్షణ

70 నిమిషాలసేపు కాల్పులు జరిగిన అనంతరం సమితి పరిశీలకుల కృషివల్ల యుద్ధవిరమణ

టెల్ అవీవ్, డిసెంబర్ 3

ఇజ్రాయిల్ - సిరియా సరిహద్దుపై పదిమైళ్ళ పొడవున ఉన్న ప్రాంతంలో ఉభయదేశాల సైనికులు ఫిరంగులతో పరస్పరం కాల్పులు జరుపుకొనటం ప్రారంభించిన 70 నిమిషాల తర్వాత ఐక్యరాజ్యసమితి శాంతిపరిశీలకులు జోక్యం కలుగజేసుకొని తీవ్ర యుద్ధం ప్రజ్వరిల్లకుండా నివారించగలిగారు.

ఇజ్రాయిల్ పశ్చిమప్రాంతంలోఉన్న అనేక గ్రామాలపైన సిరియా అగ్నిగోళాల వర్షం కురిపించినదట. ఉభయదేశాలు జరిపిన కాల్పులఫలితంగా ఐక్యరాజ్యసమితివారి కేంద్రాలకు కూడా కొన్నిటికి నిప్పంటుకున్నది.

ఈ ఫిరంగుల యుద్ధంలో కల్గిననష్టం వివరాలు ఇంతవరకు తెలియలేదు.

న్యూఢిల్లీ, డిసెంబరు 3

పార్లమెంటు సభ్యుల (అనర్హతల తొలగింపు) బిల్లును లోక్‌సభ నేడు ఆమోదించినది.

పైవేట్ వ్యాపారులు ముందుకు వచ్చినట్లైతే ఎరువుల ఫ్యాక్టరీ స్థాపన

ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని ముఖ్యమంత్రి హామీ

హైదరాబాదు, డిసెంబరు 4

రాష్ట్రంలో ఎరువుల ఫ్యాక్టరీని స్థాపించడానికి ప్రయివేటు పారిశ్రామికులు ఎవరైనా ముందుకు వచ్చేటట్లయితే తన ప్రభుత్వం సాధ్యమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి గారు నేడు ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయాన ప్రకటించారు.

శ్రీ విశ్వేశ్వరరావు గారు వేసిన లెవ్వరూ ముందుకు రాకుండా ఉనా ఒక ప్రశ్నకు ముఖ్య మంత్రి సమాధానమిస్తూ "ఈ అవకాశాన్ని వినియోగించుకోడానికి పారిశ్రామికులు ముందుకు రాకపోవడానికి గల కారణాలను గూర్చి ప్రభుత్వానికి సమాచార మేమీ తెలియదు. ఐనప్పటికీ ఇట్టి ఫ్యాక్టరీ స్థాపనకు 26 కోట్లనుండి 30 కోట్ల రూపాయల వరకు ఖర్చు చేయవలసి ఉండడంవల్ల పారిశ్రామికులు ఇట్టి ఫ్యాక్టరీని స్థాపించాలని విదేశీయ కంపెనీలను ఆహ్వానించగూడదా? అని ప్రశ్నించగా ఏ విదేశీయ కంపెనీ అయినా స్వయంగా, రాష్ట్ర ప్రభుత్వంగాని, ఎవరో ఒక స్థానిక పారిశ్రామికుడు గాని చేరనిది ఇట్టి ఫ్యాక్టరీని స్థాపించదని ముఖ్యమంత్రి సమాధాన మిచ్చారు.

ఇట్టి ఫ్యాక్టరీకి కావలసిన పెట్టుబడి ధనంలో సగం సహకార సంఘాలనుంచి, ప్రజలనుంచి వసూలు చేసినట్లయితే రాష్ట్రంలో ఎరువుల ఫాక్టరీ స్థాపిస్తామని భారత ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసిందా? అని శ్రీ ఎమ్. నాగిరెడ్డి (కమ్యూనిస్టు) ప్రశ్నించారు.

ముఖ్యమంత్రి మరొక ప్రశ్నకునమాధానమిస్తూ "రాష్ట్రంలో ఒక ఎరువుల ఫ్యాక్టరీని స్థాపించడం అవసరమని రాష్ట్రప్రభుత్వం కేంద్రాన్ని

(మిగతా 4వ పేజీలో)

శాసన సభ్యులకు వేతనాల కమిటీ

ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్, డిసెంబర్ 4

అసెంబ్లీ సభ్యుల వేతనాలను పెంచే విషయం విచారించి తగు సూచనలను చేయటానికి అసెంబ్లీతో నిమిత్తం లేకుండా ఒక కమిటీని నియమించటానికి ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడు అంగీకరించారు.

కమిటీ సిఫార్సులపై అవసరమైనదిగా సభ్యునికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

ఇతర రాష్ట్రాలతో పోలిస్తే రాష్ట్ర సభ్యులకు ఇవ్వబడిన జీతాలు తక్కువనని శ్రీ చిన్నప్ప అన్నారు.

ప్రస్తుతం అసెంబ్లీ సభ్యులకు నెలకు 150 రూపాయల జీతం, మైలుకు 25 నయాపైసల వంతున ప్రయాణ భత్యం, సమావేశం రోజుల్లో రోజుకు పన్నెండు రూపాయల ఎనిమిది అణాల అలవెన్సు లభిస్తున్నది.

ముఖ్య మంత్రి హామీపై బిల్లు ఉపసంహరించుకొనబడినది.

మార్కసెషన్ కూపన్లు మరు కొన్నట్లయితే ... ఉత్తమమైన క్లీనింగ్‌తోబాటు ఆరోజే
సర్వీస్+డిస్కౌంట్
మకు లభిస్తాయి
ఫ్యాషన్స్
ఎలక్ట్రిక్ డ్రై క్లీనర్స్

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనం
హైదరాబాద్
1959 జనవరి 1 నుంచి ఫిబ్రవరి 10వ తేదీ వరకు
స్టాల్సుకై దరఖాస్తులను పంపుటకు నేడే ఆఖరి రోజు.
వివరాలకు, క్రింది అడ్రసుతో సంప్రదించండి
ఎగ్జిబిషన్ ఆఫీసర్
ముకర్రంజాహిరోడ్, హైదరాబాద్
తంతి: ఎగ్జిబిషన్ ఫోన్: 45558

విళంబినామ సంవత్సరం
శుక్రవారం, డిశంబర్ 5,1958
కార్తీక బహుళ నవమి
నవమి పు॥ 12-24
ఉత్తర సా॥ 5-21
వర్జ్యం రా॥ 1-14 మొ॥ 2-44 కు

ఆంధ్రజనత

టెలిఫోన్ నెంబర్లు
సంపాదకవర్గం 4803
మేనేజ్‌మెంట్ 4950

శుక్రవారం, డిసెంబర్ 5, 1958

ఫ్రెంచి ఎన్నికలు

రాజ్యాంగాన్నికి సంబంధించిన రెఫరెండమ్ సందర్భంలోనే గాక, ఆ తర్వాత జనరల్ ఎన్నికల్లో కూడా ఫ్రెంచి ప్రజలు జనరల్ డిగాల్ మీద పరిపూర్ణ విశ్వాసం ప్రకటించారు. డిగాల్ విధానాలు ఏవైనప్పటికీ ప్రపంచ రాజకీయాల్లో ఫ్రాన్స్‌ను తిరిగి అతడు తలయెత్తేటట్టు చేయగలడన్న ప్రజలలో ఉన్న నమ్మకమే ఈ విజయానికి కారణమని రాజకీయ పరిశీలకుల భావన. పాత ప్రభుత్వం (నాల్గవ రిపబ్లిక్) సాగించిన పరిపాలన పట్ల, అప్పటి పరిపాలనా వ్యవస్థపట్ల, ఫ్రెంచి ప్రజలు విసుగెత్తిపోయి ఉన్నారు. మంచి కావచ్చు, చెడ్డ కావచ్చు, ఏదో ఒక మార్పు రావాలి. డిగాల్ విజయానికి ప్రజలలోఉన్న ఈ అలక్ష్యతాభావం ప్రధాన కారణం అవటంలో సందేహం ఎంతమాత్రం లేదు.

నియమబద్ధమైన ఒక గమ్యం గాని, ఆదర్శాలుగాని లేక అవహేళన పాలౌతున్న ప్రస్తుత ప్రపంచ రాజకీయాలలో ప్రజలు ఎటువంటి నిర్ణయం చేసినా దానికి వ్యతిరేకంగా మాట్లాడటం హేతుబద్ధంగా కనిపించదు. ముందు ఫలితాలు ఎలా ఉన్నప్పటికీ నిజాన్ని స్వీకరించి వాస్తవాన్ని అంగీకరించవలసినదే.

మొన్నటి ఎన్నికలలో కమ్యూనిస్టులు పూర్తిగా ఓడిపోయారు. పూర్వం అందరికంటె పెద్ద ఏకపక్షంగా ఉన్న కమ్యూనిస్టులు ఇప్పుడు అందరికంటె చిన్నపక్షంగా మారిపోయారు. డిగాల్ విధానాలని ఒంటరిగా వ్యతిరేకించి నిలబడిన మెండెస్ ఫ్రాన్స్ దాని ఫలితం అనుభవించకతప్పలేదు. అసెంబ్లీలోని మొత్తం 465 స్థానాలలో కమ్యూనిస్టులు, సోషలిస్టులు, రాడికల్స్ వారందరికీ కలిపి వచ్చిన స్థానాలు వందలోపు మాత్రమే. డిగాల్ పేరుతో వైకి వచ్చిన సోషల్ వర్గీయులు 188 స్థానాలతో అందరికంటె మెజారిటీ పక్షంగా ముందుకు వచ్చారు. ఇరవై కన్సర్వేటివ్‌లకు 133 స్థానాలు, కాథలిక్, ఎమ్.ఆర్.పి. మొదలైన పార్టీలకు 57 స్థానాలు వచ్చాయి. ఆ మధ్య కొంచెం చప్పుడు చేసిన "పాజాడిస్టులు, అయిపు లేకుండా రంగస్థలం నుంచి పూర్తిగా అదృశ్యమై పోయారు.

దీన్ని బట్టి కొత్త అసెంబ్లీలో సోషల్ వర్గీయులదే పై చెయ్యిగా ఉంటుందని వేరే చెప్పవలసిన అవసరం లేదు. డిసెంబర్ 21 వ తేదీన డిగాల్ అధ్యక్ష పదవిని స్వీకరించిన తర్వాత జనరల్ సోషల్ వర్గీయుడు ప్రధానిగా నియమితుడవచ్చునని కూడా ఊహాగానాలు వినవస్తున్నాయి.

అయితే ఈ సందర్భంలో రాజకీయ పరిశీలకులు చెప్పే మరో ముఖ్య విషయాన్ని మనం గమనించాలి. జనరల్ సోషల్ ప్రజాస్వామ్యానికి బద్ధ వ్యతిరేకి. ఈ విషయాన్ని అతడు బహిరంగంగానే చెప్పుకొంటాడు. ఎన్నికలలో, అతనికీ, అతని వర్గీయులకీ విజయ ధ్వజం పట్టిన ప్రజలకు కూడా ఈ విషయం తెలుసు. సోషల్ వర్గీయుల ఆశయాలు వేరు. డిగాల్‌తో కలిసిఅతనికిఅండగా నిలబడటం ఎన్నికలలో అతనిని పేరును వినియోగించుకోవటం కోసమే. అయినప్పటికీ వెంటనే ఏదో మార్పు రావాలన్న ఉద్దేశ్యంతో ప్రజలు వారిని గెలిపించారు.

ప్రధానిని నియమించే విషయంలో డిగాల్ ఈ విషయాలన్నిటినీ దృష్టిలోకి తీసుకొంటాడనే రాజకీయ పరిశీలకుల విశ్వాసం. అంటే సోషల్‌కు ప్రధానిత్వం సంప్రాప్తమయ్యే విషయంలో కొన్ని అడ్డంకులు రావచ్చునన్నమాట. నూతన రాజ్యాంగంలో అధ్యక్షుడికి విస్తృతాధికారాలు ఉన్నప్పటికీ ప్రధానిని నియమించే విషయంలో డిగాల్ కొంచెం ముందు వెనుక ఆలోచించాలని ఫ్రెంచి రాజకీయ మేధావుల్లో (ముఖ్యంగా ఆల్జీరియా సమస్య దృష్ట్యా) ఒక వర్గం అలజడి చేస్తున్నట్టు కూడా తెలుస్తున్నది. ఇది జరిగితే గుడ్డిలో మెల్ల అన్నట్టు ఫ్రాన్స్‌లో కొంతవరకైనా ప్రజాస్వామ్యం నిలబడుతుందని ఊహించవచ్చు. లేకుంటే సోషల్ వర్గీయుల చేతుల్లో డిగాల్ కీలుబొమ్మగా మారి ప్రజాస్వామ్యానికి పూర్తి సమాధి పర్వడటం ముమ్మాటికీ తథ్యం.

ఇండోనీషియాలోని డచ్చి సంస్థల జాతీయకరణ బిల్లుకు పార్లమెంటు ఆమోదం

జకార్తా, డిసెంబరు 3

ఇండోనీషియాలోని డచ్చి సంస్థలను జాతీయం చేస్తున్న బిల్లును ఇండోనీషియా పార్లమెంటు అంగీకరించినట్టు అంటారా వార్తాసంస్థ నేడు ప్రకటించినది.

ఈ బిల్లును ఎవ్వరూ వ్యతిరేకించలేదు కాని కాథలిక్ పార్టీ, మితవాద ముస్లిమ్ మజ్లిస్ తటస్థంగా ఉండిపోయినది.

పశ్చిమ న్యూగినీని తిరిగి పొందటానికి సంవత్సరంక్రితం ఇండోనీషియా ఉద్యమం ప్రారంభించినప్పటినుండి డచ్చి సంస్థలు ఇండోనీషియా ఆధీనంలో ఉన్నాయి.

రష్యా ప్రతిపాదనలకు తూర్పు జర్మనీ పార్లమెంటు సమర్థన

బెర్లిన్, డిసెంబరు 3

బెర్లిన్ నగరంపై నాల్గు రాజ్యాల పరిపాలనను అంత మొందించటానికి రష్యా సూచించిన ప్రతిపాదనలను తూర్పు (కమ్యూనిస్టు) జర్మనీ పార్లమెంటు నేడు ఏకగ్రీవంగా బలపరచినది.

ఇంతకు పూర్వం రష్యా నిర్వహిస్తూ వచ్చిన బాధ్యతలను ఇప్పుడు తూర్పు జర్మనీ నిర్వహించగలదని, ఎంతో చిత్తశుద్ధితో బెర్లిన్ ప్రజలందరి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని తూర్పు జర్మనీ ఈ బాధ్యతలను నిర్వహిస్తుందని పార్లమెంటు ప్రకటించినది.

గోముల్కా సమర్థన

వార్సా డిసెంబరు 3

బెర్లిన్ భవిష్యత్తును గురించి రష్యా కోరిన ప్రతిపాదనలను బలపరుస్తూ పోలిష్ కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ వ్లాడిస్లా గోముల్కా ఈరోజు రాత్రి ఒక ప్రకటన చేశారు.

నార్వే ప్రధాని

ఓస్లో (నార్వే), డిసెంబర్ 3

నార్వే ప్రధాని నీలరీ వారంగా ఈ మధ్యాహ్నం లెంగుసూర్‌కు వెళ్లారు.

పాక్ దళాల కాల్పుల ప్రాంతం విస్తరణ

రెండవసారి అస్సాం ప్రభుత్వ ఆక్షేపణలు

షిల్లాంగ్, డిసెంబరు 3

తూర్పు పాకిస్తాన్ సాయుధ దళాలు తిలాగాంవ్ అనే భారత గ్రామంపై నిన్న మధ్యాహ్నం ప్రారంభించిన కాల్పులు రాత్రివరకు మరికొన్ని ఇతర ప్రాంతాలకు విస్తరింప జేసినట్టు అస్సాం ప్రభుత్వం నేడిక్కడ ప్రకటించినది.

ఈ విధంగా మళ్లీ కాల్పులు ప్రారంభించినందుకు అస్సాం ప్రభుత్వం తీవ్ర ఆక్షేపణలు తెల్పినది.

తిలాగాంవ్‌పై కాల్పులు జరిపినందుకు అస్సాం ప్రభుత్వం నిన్న కూడా తూర్పుపాకిస్తాన్ ప్రభుత్వానికి ఆక్షేపణలు తెలిపి ఉండెను.

తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వానికి అస్సాం ప్రభుత్వం పంపిన ఒక టెలిగ్రామ్‌లో ఈ విధంగా ఉన్నది:

మీ సైనికులు సరిహద్దుకు అవతల వైపు నుంచి భారత దేశానికి చెందిన గ్రామాలపై నిష్కారణంగా కాల్పులు జరిపారన్న విషయాన్ని మీ దృష్టికి తీసుకొని వస్తున్నాం. ఇలా అకారణంగా జరిపిన కాల్పుల నుంచి తమను తాము రక్షించుకోటానికి మా సరిహద్దు పోలీసులు తిరిగి కాల్పులు జరపక తప్పింది కాదు.

ఈ ప్రాంతాలన్నిటిలోను భారత ప్రజలు గత ఐదారేళ్ళలో శాంతియుతంగాను, ఇతరుల విషయాలలో ఎంత మాత్రం జోక్యం చేసుకోకుండాను వ్యవసాయం చేసుకుంటున్నారు. ఈ వ్యవసాయం సరిహద్దుల లోపలనే ఉంచటానికి పూర్తి శ్రద్ధ తీసుకోబడింది. ఈ సంవత్సరం సైన్యం సహాయంతో పాక్ పౌరులు భారతీయ గ్రామాలపై దురాక్రమణజరిపి, ఆ గ్రామములు తమకు చెందవలసినవని అబద్ధపు హక్కులు ప్రకటించటానికి, భారత భూభాగంలో భారతీయులు పండించుకొన్న పంటలు వారికి దక్కకుండా చేయటానికి నిశ్చయించుకొన్నట్టు ఈ చర్యలవల్ల స్పష్టమవుతున్నది.

అస్సాం ప్రభుత్వం ఈ సంఘటనల పట్ల ఆందోళనను ప్రకటిస్తున్నది. ఈ విషయాలగురించి తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వానికి తీవ్ర ఆక్షేపణలుకూడా తెలియజేస్తున్నది."

నదీజలాల సమస్యపై వాషింగ్‌టన్ చర్చలు

భారత ప్రతినిధివర్గ నాయకుని ఆశాభావం

వాషింగ్‌టన్, డిసెంబరు 3

సింధునదీ జలాలను భారత,పాకిస్తాన్ దేశాలకు పంపిణీచేసే విషయంపై ప్రపంచబ్యాంకు కార్యాలయంలో నేడు కూడా చర్చలు జరిగినవి. పాకిస్తాన్ ప్రతినిధివర్గం వచ్చేమంగళవారంనాడో, బుధవారంనాడో ఇక్కడికి చేరుకోవచ్చునని భావించబడుతున్నది. చర్చల అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ భారత ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ ఎస్. డి. గుర్బాటి ఈ సంభాషణలు ఫలిస్తాయని ఆశాభావం ప్రకటించారు

ఇరాన్‌తో అమెరికా సైనిక ఒప్పందం

ఇరాక్ ఆందోళనను లెక్కచేయటం జరగదని విదేశాంగ శాఖ ప్రకటన

వాషింగ్‌టన్, డిసెంబర్ 3

పరస్పర భద్రతా సమస్యలపై బాగ్దాద్ కూటమి సభ్యురాలైన ఇరాన్‌తో తాము జరుపుతున్న చర్చలుఇరాక్ సమస్యలతో నిమిత్తం లేకుండా కొనసాగించ బడగలవని అమెరికా విదేశాంగ శాఖ నేడు ప్రకటించినది.

ఇరాన్, అమెరికా పరస్పరభద్రతా పడంబడికను కుదుర్చుకుంటున్నాయన్న వార్త ఇరాక్‌కు తీవ్ర ఆందోళన కల్గిస్తున్నదని ప్రకటించటానికి తన ప్రభుత్వం కనకు అధికారం ఇచ్చినట్టు కైరోలోని ఇరాక్ రాయబారి నిన్న ప్రకటించి ఉండిరి.

అమెరికాలో నూతన ఉపగ్రహ ప్రయోగాలు

వాషింగ్‌టన్, డిసెంబరు 3

అమెరికా త్వరలోనే నూతన ఉపగ్రహాల ప్రయోగ పరంపరను ప్రారంభించగలదని నేడు ప్రకటించటం జరిగినది. ఈ ఉపగ్రహాలు కొన్నింటితో జంతువులను పెట్టికూడా ప్రయోగాలు జరుపుతారట. ఇవి భూమి చుట్టూ కొంత కాలం ప్రదక్షిణాలు చేసిన తర్వాత తిరిగి భూమిపైకి రాగలవట.

ఈ ప్రయోగ పరంపరలో తొలి ప్రయోగం ఈ నెలాఖరున కాని, 1959 ఆరంభంలో కాని జరుగుతుందని రక్షణ శాఖ తెల్పినది.

ముడిఫిల్ముల పంపకం

రాయబారవర్గానికి డాక్టర్ కేస్కర్ హామీ

విజయవాడ, డిసెంబరు 3

ముడిఫిల్ముల తగ్గింపును భర్తీచేసే విషయమై తాను ఈ విషయంతో సంబంధంఉన్న మంత్రిత్వశాఖకు తెలుపుతానని కేంద్ర ప్రభుత్వ సమాచార ప్రసారశాఖ మంత్రి డాక్టర్ బి. వి. కేస్కర్ ఈరోజున ఇక్కడ ఆంధ్ర ఫిల్మ్ వాణిజ్యమండలి రాయబార వర్గానికి వాగ్దానం చేశారు.

ఆంధ్ర ఫిల్మ్ వాణిజ్యమండలి అధ్యక్షులు శ్రీ జి. కామరాజ్, ఉపాధ్యక్షులు శ్రీ బి సత్యనారాయణ, కార్యదర్శి కె. సుబ్రహ్మణ్యం, కోశాధిపతి డి. సత్యనారాయణ గారలు నేడు యిక్కడ ప్రభుత్వ అతిథి భవనంలో డాక్టర్ కేస్కర్ గారిని కలుసుకొని ఒక విజ్ఞాపన పత్రం సమర్పించారు,

ముడి ఫిల్మ్ పంపకం విషయంలోనూ, సెన్సార్ షిప్ నిబంధనల విషయంలోనూ, రాయబార వర్గంచేసిన సూచనలను, అభ్యర్థనలను జాగ్రత్తగా పరిశీలిస్తానని మంత్రి హామీ యిచ్చారు.

రాయబారవర్గ సభ్యులు ఈ క్రింది కోర్కెలు కోరారు: సెన్సార్ బోర్డులోనికి ఫిల్మ్ వ్యాపార ప్రతినిధులలో ఒకణ్ణి చేర్చుకోవాలి; తెలుగు చిత్రాలకు ప్రత్యేకంగా ఒక సెన్సార్ బోర్డును యేర్పరచాలి; చిత్రాలను సెన్సార్ చేసేటప్పుడు ఫిల్మును తగ్గించడానికి కారణ మేమో ఆయా చిత్రాల ప్రొడ్యూసర్లకు తెలపాలి; తెలుగు చిత్రాలకు ప్రత్యేకంగా ముడిఫిల్ముల కోటా యివ్వాలి; పాత ప్రొడ్యూసర్లకు అభిమానంచూపే సూచనను అమలు పరచగూడదు; క్రొత్త ప్రొడ్యూసర్లకుకూడా సమానవాటా ఇవ్వాలి.

రాయబారవర్గం చెప్పిన దానిని మంత్రి సావకాశంగా విన్నారు. ఈ సూచనలను జాగ్రత్తగా పరిశీలిస్తానని వాగ్దానంచేశారు. ముడిఫిల్ము పంపకం పద్ధతిని సవరించే సూచనను పరిశీలిస్తానని అన్నారు. ఫిల్ముమాణిజ్య ప్రతినిధులను సెన్సార్ బోర్డులో చేర్చుకోడానికి వీలులేదనీ, సెన్సార్ బోర్డుల జనరల్ కౌన్సిళ్లలో మాత్రమే చేర్చుకొనవీలవుతుందని అన్నారు. తెలుగు ఫిల్ముల కు ప్రత్యేకంగా ముడిఫిల్ముల కోటా యివ్వకపోతే తెలుగు చిత్రాలకు నష్టం కలుగుతుందనే విషయం మంత్రి అంగీకరించారు.

వామపక్షాల ప్రచారానికి మోసపోవద్దు

వెనుకబడిన తరగతుల వారికి మేయర్ ముదిరాజ్ హెచ్చరిక

సూర్యాపేట, డిసెంబరు 3

వామపక్షాలనబడేవారి ప్రచారానికి మోసపోవద్దని, ఐక్యం సాధించి స్వశక్తిపై ఆధారపడవలసిందనీ రాష్ట్ర రాజధాని మేయర్ శ్రీ కె. కె. ముదిరాజ్ ఆంధ్రప్రదేశ్ ముదిరాజ్, మహాసభాధ్యక్షులు శ్రీ బి. వెంకటస్వామి గారలు నేడు ఇక్కడ వెనుకబడిన తరగతులవారిని ఉద్బోధించారు.

ఈ వెనుకబడిన తరగతుల నాయకులిద్దరూ గత ఆదివారంనాడు సూర్యాపేటలో శాలూకా ముదిరాజ్ సభలో ప్రసంగిస్తూ వెనుకబడిన తరగతులవారు కష్టపడి పని చేయాలనీ, తమ అభివృద్ధిగాను కల్పించ బడుతున్న సౌకర్యాలను వినియోగించుకోవాలనీ కోరారు.

ఈ సభ గాంధీ పార్కులో జరిగింది. 10 వేలమందికి పైగా సభలో పాల్గొన్నారు. పార్కు జనులతో క్రిక్కిరిసిపోయింది. శ్రీ బి. వెంకటస్వామి అధ్యక్షత వహించారు. శ్రీ ముదిరాజ్ సభను ప్రారంభించారు.

సూర్యాపేటలో శ్రీ ముదిరాజ్‌కు ఘనమయిన స్వాగతం ఇవ్వబడింది. శ్రీ ముదిరాజ్‌ను, శ్రీ వెంకటస్వామిని, నగర వీధులో లఊరేగించారు.

శ్రీ ముదిరాజ్ మత్స్య సహకార సంఘాన్ని గూడా ప్రారంభించారు.

వెనుకబడిన తరగతులవారు తమ పిల్లలకు సరిగా చదువు చెప్పాలనీ, తమ ఆర్థికాభివృద్ధికి సహకార సంఘాలు స్థాపించుకోవాలనీ శ్రీ ముదిరాజ్ తమ ఉపన్యాసంలో ఉద్బోధించారు.

అధికాహారోత్పత్తికి ఇతోధిక కృషి

కర్షకులకు ముఖ్య మంత్రి విజ్ఞప్తి

హైదరాబాద్, డిసెంబర్ 3

అధికాహారోత్పత్తి సాధించి, దేశ సంక్షేమానికి తోడ్పడవలసిందిగా ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి వ్యవసాయదారులకు విజ్ఞప్తి చేశారు.

ఇక్కడకు 126 మైళ్ళ దూరంలో ఉన్న రుద్రూర్ వ్యవసాయ పరిశోధన శిక్షణ రజతోత్సవ సందర్భంగా నిన్న ముఖ్యమంత్రి పై విజ్ఞప్తి చేశారు. ఉత్సవాలను ముఖ్యమంత్రి ప్రారంభించారు.

పరిశోధన తప్పకుండా వంటిదనీ, సంవత్సరాల తరబడి కృషిజరిగిన తరువాత ఫలితం సిద్ధిస్తుందనీ, ఆయన అన్నారు. అధికాహారోత్పత్తి సాధనకు పరిశోధనలు ఉపయోగకరమే అయినప్పటికీ, చివరకు ఎరువుల వినియోగం వల్లనే పంట ఎక్కువగా పండగలదని ఆయన అన్నారు. రైతు క్షేమమే దేశక్షేమంగనుక రైతుకు ప్రభుత్వం చేతనైనంత సహాయం చేస్తుందని ఆయన అన్నారు.

చవకధర దుకాణాలను ప్రారంభించాలి

నగర గుమాస్తా సంఘ విజ్ఞప్తి

ఆకాశాన్ని అంటుతూ ఉన్న ఆహార ధరలను అరికట్టడానికి చర్యలు తీసుకోవాలని నగర గుమాస్తా సంఘ కార్యవర్గం నవంబరు 29 వ తేదీ సమావేశంలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. మునిసిపల్ కౌన్సిల్‌వారి ఆధ్వర్యాన చవకధర దుకాణాలకు ప్రారంభించాలనీ, పిండలకు ఆహార పదార్థాలు కంట్రోలు ధరలకు లభ్యమవడానికి గాను ఒక్కొక్క దుకాణం 500 కుటుంబాల అవసరాలు తీర్చేదిగా ఉండాలని గుమాస్తా సంఘ కార్యవర్గం చేసిన తీర్మానం కోరుతున్నది.

ఆక్రమిత కాశ్మీర్‌లో జాతీయ వాదులకు దీర్ఘ కాల శిక్షలు

సైనిక శాసనాధికారుల చర్య

శ్రీనగర్, డిసెంబర్ 3

పాక్ ఆక్రమిత కాశ్మీర్ ప్రాంతంలో జాతీయ వాదులందరికీ సైనిక కోర్టులు, దీర్ఘ కాల శిక్షణలు విధించేటట్టుసరిహద్దు దాటి లోయలోకి వచ్చిన పాక్ పౌరుల ద్వారా తెలుస్తున్నది.

పాకిస్తాన్ ప్రభుత్వానికి వ్యతిరేకమైన అభిప్రాయాలు కల్గి ఉన్నట్టు అనుమానం కల్గిన ప్రతి మనిషినిపట్టి ఇలాటి శిక్షలు విధిస్తున్నారట.

ఆ ప్రాంతంలో సైనిక శాసనాధికారులు ప్రజలపై తీవ్ర నిర్బంధాలు విధించారని, ఒక ఊరి వారిని మరో ఊరి వెళ్ళనివ్వటం లేదని వారు తెలిపారు. దుకాణ పెళ్ళి మొదలగు సాంఘిక ఉత్సవాలకు కూడా వెళ్ళటానికి అనుమతి ఇవ్వటం లేదట.

ఈ నిర్బంధాలు ఇలా ఉండగా ఆ ప్రాంతంలో అన్ని వస్తువులూ కరువుగా ఉండటం మూలాన ప్రజలు చెప్పనలవికానంత బాధ పడుతున్నారని కూడా వారన్నారు.

అంతర్-కళాశాల వక్తృత్వ పోటీలు

ఈవినింగ్ కాలేజి విద్యార్థి యూనియన్ ఆధ్వర్యాన ఇంగ్లీషులో వక్తృత్వ పోటీలు నిజామ్ కాలేజీలోని సాలార్ జంగ్ హాలులో డిసెంబర్ 16వ తేదీ సాయంత్రం 6 గంటలకు జరుగుతవి. ఆంధ్రకేసరి శ్రీ ప్రకాశంగారి జ్ఞాపకార్థం ఈ పోటీ యేర్పాటు చేయబడింది.

రెవిన్యూమంత్రి పర్యటన

రెవిన్యూశాఖా మాత్యులు శ్రీ కళా వెంకట్రావుగారు డిసెంబరు 5 వ తేదీ సాయంత్రం మెడ్‌చల్‌కు వెళ్తారు.

నగరానికి పౌర సౌకర్యాలు

కార్పొరేషన్‌చే దర్శ్యం మంజూరు

నగర మున్సిపల్ కార్పొరేషన్ పనుల కమిటీ నవంబరు 28వ తేదీన శ్రీ చంద్రభాన్ యాదవ అధ్యక్షతన సమావేశమై గౌలిగుడా, కవాడిగూడా, ఇసామియాబజారు, హిమాయత్‌నగర్, ముషీరాబాద్, జమిస్తాన్ పూర్లలో రోడ్ల నిర్మాణానికీ, రోడ్ల మరమ్మతుకు రూ 48,908/- మంజూరు చేశారు.

కట్టెల మండి, గౌలిగుడా, గాంధీభవన్, లింగంపల్లి, జమిస్తాన్ పూర్లలో మురుగు కాల్వల నిర్మాణానికి కమిటీ రూ 25,430 మంజూరు చేసింది. గౌలిగూడా,గాంధీభవన్, లింగంపల్లి, రామ్‌కోట్ ప్రాంతాలలో వీధి దీపాలకు కమిటీ రూ 12,837 మంజూరు చేసింది.

గన్‌పౌండ్రీలో క్రీడా స్థలానికి రూ 3,776, హిమయత్ నగర్‌లో గ్రంథాలయ నిర్మాణానికి రూ 1,100 కమిటీ మంజూరు చేసింది.

కైరో, డిసెంబరు 3

ట్యునీషియా అధ్యక్షుడు శ్రీ హబీబ్ బోర్గిబా తనను హత్య చేయటానికి కర్నల్ నాసర్ కుట్ర పన్నుతున్నాడని చేసిన ఆరోపణను కర్నల్ నాసర్ నేడు ఖండించారు.

కామన్‌వెల్తులో ఉన్న భాగస్వామ్యం వంటిదికాదు. కామన్‌వెల్తుసంఘం యొక్క స్వతంత్ర నియమావళిని అనుమానించటంగాని, దాని విషయంలో తికమక పడటం గాని జరగకూడదు. సైప్రస్‌లోని సార్వభౌమాధికారాన్ని పంచుకోవటం, కామన్‌వెల్తు దేశాల మధ్య ఉండే సంబంధం ఒకటేననటం అసమంజసం.

సైప్రస్ అంతర్జాతీయ సమస్య అయిందని 1957 లో బ్రిటన్ వెల్లడి చేసింది. కామన్‌వెల్తులో భాగస్వామ్యాన్ని పొందటం, మూడు శక్తివంతమైన దేశాలు ఒక దేశపు అధికారం విషయంలో భాగస్వామ్యాన్ని పొందటం, ఒకటేనని మేము అనుకోము."

అనంతరం గ్రీక్ విదేశాంగ మంత్రి అవరోఫ్ మాట్లాడుతూ, సైప్రస్ సైప్రియట్సుకే చెందాలని, ఆ విషయంలో తన దేశం ఏ విధంగాను జోక్యం కలిగించుకో దలచలేదని అన్నాడు. దానికి కావలసిన రక్షణలను మాత్రం ఐక్యరాజ్య సమితి ఇవ్వాలని కోరారు. చర్చా సమయంలో 7 వ తీర్మానం ఒకటి ప్రవేశ పెట్టబడినది. ఆ తీర్మానం, సైప్రస్‌లో ప్రస్తుతం ఉన్న భీభత్స పరిస్థితిని, దౌర్జన్యవిధానాన్ని అరికట్టడానికి దానితో సంబంధంఉన్న దేశాలన్నీ కృషిచేయాలని కోరింది. పై తీర్మానాన్ని బెల్జియం ప్రవేశపెట్టింది.

సైప్రస్ సమస్యా పరిష్కారానికి ఐక్యరాజ్యసమితి జోక్యం అవసరంలేదని, ముఖాముఖిగా జరిగే సంప్రదింపులద్వారా అది పరిష్కరింపబడగలదని తన దేశం భావిస్తున్నట్టుగా బెల్జియం ప్రతినిధి జోసెఫ్ నిస్సాట్ తెలియపరిచాడు.

సైప్రస్ సమస్యపై అభిప్రాయ సమన్వయానికి కృషి

ప్రయత్నాలు విఫలమైనట్టు వార్త

యునైటెడ్ నేషన్స్ (న్యూయార్క్), డిసెంబర్ 2

ఐక్యరాజ్యసమితి రాజకీయ సంఘం సైప్రస్ సమస్య మీద ఏకాభిప్రాయానికి రాలేకపోయిందని, విభిన్నాభిప్రాయాల సమన్వయం కోసం చేయబడిన ప్రయత్నాలన్నీ చాలవరకు విఫలమైనాయని ఇచట భావింపబడుతున్నది.

సైప్రస్ సమస్యకు సంబంధించిన 7 తీర్మానాలు రాజకీయ సంఘం ముందు ఉన్నవి. అవి చర్చింపబడకుండానే సమావేశానికి ఈ రోజు వాయిదా వేయటం జరిగింది. రాజీమార్గమేదీ కనుచూపుమేరలో కనబడటంలేదు.

లాటిన్ అమెరికన్ రాజకీయజ్ఞుడు విక్టర్ బివాండే (పెరూ) చివరకు మాట్లాడుతూ, ఒకే ఒక తీర్మానం ముసాయిదాను సభ్యులముందు ఉంచటానికి ప్రయత్నించవలసిందిగా వివిధ శాఖలకు విజ్ఞప్తి చేసుకున్నాడు.

నేపాల్ ప్రతినిధి వర్గ సభ్యుడు శ్రీ కృష్ణకేశ్ సావు మాట్లాడుతూ, ఒక ప్రాంతంలో ఉన్న వారికి మాత్రమే ఆ ప్రాంతపు జాతీయతను అనువర్తింపజేయటం భావ్యమనీ, సైప్రస్ దీవిలో ఉన్నవారు సైప్రియట్సుగానే భావింపబడాలని తన దేశం భావిస్తున్నట్టు తెలియపరిచాడు.

ఆయన ఇలా అన్నాడు:

"అల్ప సంఖ్యాకుల హక్కులకు రక్షణ కల్పిస్తూ కొంతకాలం పాటు స్వపరిపాలనను జరుపుకున్న తరువాత వారిదే స్వాతంత్ర్యం ద్వారా వారి సమస్యలన్నీ పరిష్కరింపబడతాయని మేం భావిస్తున్నాము. అధిక సంఖ్యాకుల అభిప్రాయానికి అల్ప సంఖ్యాకుల అభిప్రాయం అవరోధంగా ఉండటాన్ని మేము హర్షించ లేము."

భారత రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమేనన్, రాజకీయ సంఘంలో సైప్రస్ సమస్య మీద పూర్వం జరిగిన చర్చను సమీక్షిస్తూ ఇలా అన్నారు:

"1955 వరకు ఈ సైప్రస్ సమస్య రెండు పక్షాలకు మాత్రమే చెందినదిగా ఉండేది. అప్పుడున్న పక్షాలు బ్రిటన్, గ్రీస్‌లు మాత్రమే. ఆ తరువాత ఇందులో టర్కీ కూడా ప్రవేశించటం జరిగింది.

స్వాతంత్ర్యం కావాలనుకునే వారికి సహాయ పడటం, అవసరమైతే వారి వాంఛను ఆమోదించటం అన్నది బ్రిటిష్ చరిత్రలో సుస్పష్టంగా కనిపిస్తున్నాయి.

సైప్రస్ సైప్రియట్సుదే అన్నది మా వాదన. ప్రముఖ బ్రిటిష్ మంత్రులు, గ్లాడ్‌స్టన్, లాయిడ్ జార్జి, లిన్‌స్టన్ చర్చిల్‌లు సైప్రస్‌ను గ్రీస్‌తో చేర్చటం మీద ఎప్పుడో ఒకప్పుడు మాట్లాడే ఉన్నారు.

బ్రిటిష్ జాతీయ విధానం మారే వరకు గ్రీస్‌తో సైప్రస్‌ను లీనం చేయాలన్నదే బ్రిటిష్ విధానంలో ఒక భాగంగా ఉండేది. ఆ తరువాత సైప్రియట్సులో సంఘీభావం లేదన్న కారణం ఒకటి బయట పెట్టబడ్డది. బ్రిటిష్ ప్రభానులు ముగ్గురు కూడా సైప్రస్ గ్రీస్‌లో అంతర్భాగం గా ఉండిపోవాలని ఉద్ఘాటించారు. దానితో పరిస్థితి విషమించింది

పై రెండు రాజ్యాలను కలపాలన్నది గ్రీస్‌కు కలిగిన అభిప్రాయం మాత్రమే కాదు అది బ్రిటిష్ పాలనా విధానంలో ఒక భాగం. అది మనం గ్రహించుకున్నప్పుడు సైప్రస్ ఏ కాలంలో అయినా విభజింపబడి ఉన్న దా? అన్న విషయాన్ని పరిశీలించవలసి వస్తుంది.

సైప్రస్ ఎప్పుడూకూడా ఏకఖండంగానే ఉన్నది. 3,4 వేల యేళ్ళగాఉన్న పరిస్థితిని మరచిపోయి, ఈ మధ్య కొన్ని ఏళ్ళుగా ఏర్పడ్డ పరిస్థితిని మాత్రమే పరిశీలించటం సమంజసంగా ఉండదు." అనంతరం సైప్రస్ దీవికిసంబంధించినంత వరకు టర్కీ పరిస్థితిని గురించి ఇలా అన్నారు:

"లాసేన్ ఒడంబడిక ప్రకారంసైప్రస్ మీద తమకు గల అన్ని హక్కులను టర్కీ వదులుకున్నది. టర్కీ తన సార్వభౌమత్వానికి సంబంధించిన చిహ్నాన్ని ఏమాత్రం కూడా సైప్రస్‌లో నిలిపి ఉంచుకోలేదు. టర్కీ తరువాత బ్రిటన్ సార్వభౌమాధికారాన్ని వాస్తవగతం చేసుకున్నది. అందువల్లనే ఇది సైప్రియట్సుకూ- బ్రిటిషర్లకూ సంబంధించిన సమస్యగా తయారయింది.

సైప్రస్‌ను ఒక పరిపూర్ణమయిన జాతిగా తయారు చేసే బాధ్యత బ్రిటిషర్లమీద ఉన్నది. ఈ బాధ్యతా నిర్వహణంలో మరొక భాగస్వామిని చేర్చుకోటానికి కూడా వీలులేదు.

హింసా పద్ధతిని, భాగస్వామ్యవిధానాన్ని తొలగించటం అనే సూత్రం మీద బ్రిటన్ పనిచేస్తున్నది.

హింసా పద్ధతిని తొలగించటం అన్న విధానంతో భారతదేశం సంపూర్ణంగా ఏకీభవిస్తున్నది. శాంతి పరిస్థితులను కల్పించటానికి చేయవలసిన పని అంతా చేయవలసిందే. ఈ విషయంలోబ్రిటిష్ విధానంతో భారతదేశం ఏకీభవిస్తున్నది."

సైప్రస్ విషయంలో బ్రిటన్ అనుసరిస్తున్న భాగస్వామ్య పద్ధతిని గురించి ప్రస్తావిస్తూ శ్రీ మేనన్ ఇలా అన్నారు:

"ఈసమస్యలో ఉన్న భాగస్వామ్యం

హైదరాబాద్ వ్యాయామ సమ్మేళనం

హనుమాన్ వ్యాయామ సమ్మేళనం డిసెంబరు 6, 7వ తేదీలలో సాయంత్రం 5-30 గంటలకు హనుమాన్ వ్యాయామశాలలో జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డెప్యూటీ స్పీకర్ శ్రీ కొండా అప్పయ్య గారు 6వ తేదీ సమావేశానికి, సహకారశాఖ మంత్రి నవాబ్ మెహదీ నవాజ్‌జంగ్ 7వ తేదీ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు

16 వ సంయుక్త వారం!

ఆర్ ఆర్. పిక్చర్సువారి
కార్తవరాయనికథ
డైరెక్షన్...రామన్న

రీగల్ సికిందరాబాద్ | సెలెక్ట్ బోలారం

ఆటల సమయాలు: 2-30, 6-15, 9-30

—కర్ణాటక రిలీజ్—

(TRUPIX)

14 వ దిగ్విజయ సంయుక్త వారం!

జంట నగరాలలోని శ్రీవాణ్ణు, శ్రీమతులకు, వారి పిల్లలకు

మహబూబ్‌నగర్‌లో వెనుకబడిన వర్గాల హాస్టల్

నవంబరు 25వ తేదీన మహబూబ్ నగర్‌లోని వెనుకబడిన వర్గాల హాస్టలుకు కలెక్టరు ప్రారంభోత్సవం చేశారు. ఈ హాస్టల్ సుమారు 30 మంది బాలురకు వసతి సౌకర్యం కలిగిస్తున్నది. హాస్టలు వసతి సద్వినియోగపరచుకొని, బాగా చదువుకోవలసిందని ఆయన విజ్ఞప్తి చేశారు. వార్డెన్‌ఎడ గౌరవ భావంతో మెలగవలసిందనీ, విద్యా, శీలము అలవరచుకోవాలనీ, ఇటువంటి చోట్లనే సౌశీల్య బీజాలు నాటబడతాయనీ కలెక్టరు తమ ప్రసంగంలో పేర్కొన్నారు.

మరొక చూచి తీరవలసిన వస్తు సముదాయం
చూచే అవకాశాన్ని జార విడువకండి

గొప్ప వేలం అమ్మకం

హైదరాబాదులో, ఆబిడ్‌రోడ్‌లో మూసా బిల్డింగ్స్‌వద్ద
1958 డిసంబరు 7, ఆదివారంనాడు
హైదరాబాదు నగరపు సుప్రసిద్ధ వ్యక్తులు సేకరించిన వస్తువులు

క్యూరియస్, పురాతన చైనా, చలువరాతి విగ్రహాలు, కంచు విగ్రహాలు, ఇంగ్లీషు గ్రాండ్, అరమైర్ కర్నురుకెస్సు, 75 మందికి, 12 మందికి, 6 మందికి సరిపోయే టీ-కాఫీ సెట్లు, ఇంగ్లీషు చక్రవర్తులు ఉపయోగించిన వాటినిపోలి కట్లకీ, గాజుసామాన్లు, ఇ.పి.వేర్, పెర్షియన్ ఇంగ్లీషు తివాసీలు, తైలవర్ణ చిత్రాలు, ఎలక్ట్రిక్ ఫ్యాన్స్, ఇనప్పెట్టెలు, డ్రెస్ మొదలైన వస్తువులు డ్రాయింగ్ డైనింగ్, బెడ్-రూమ్, ఆఫీసు కుర్చీ, ఉక్కు ఫర్నిచరులు.

డిసంబరు 5, 6 తేదీలలో వస్తువులను చూచుకొనవచ్చును

జె. మూసా అండ్ సన్స్
బ్రాంచ్: మూసా బిల్డింగ్స్, ఆబిడ్‌రోడ్, హైదరాబాద్
ఫోన్ : 4849

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్‌వర్క్స్ డిపార్టుమెంటు

పనిపేరు:-మూసీనదికి అడ్డముగా పడ్డిమడుగు గ్రామము దగ్గర కొత్తచెరువు, పొదిలి తాలూకా, నెల్లూరు జిల్లా

సూపరింటెండింగు ఇంజనీరుగారి ఆఫీసులో 30-12-58 సాయంత్రం 4 గం. వరకు పై పనికి కె 2 కాంట్రాక్టు ఫారములో సీలు టెండర్లు తీసుకొనబడును.

టెండరు డాక్యుమెంట్ల దరఖాస్తు ఆఖరు తేదీ	19-12-58
టెండరు డాక్యుమెంట్ల ఖరీదు	రు. 10.20
టెండరు ధరఖాస్తు రుసుము	రు. 7500
అదనపు హామీ రుసుము	రు. 7500

సం. బషీరుద్దీన్ అహ్మద్ ఖాన్
సూపరింటెండింగ్ ఇంజనీరు నెల్లూరు సర్కిల్, నెల్లూరు

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్‌వర్క్స్ డిపార్టుమెంటు

చిట్ టెండరు నోటీసు

పనిపేరు:—గుంటూరుజిల్లా—బాపట్ల తాలూకా—తోట్లవారిపాలెం స్కీము—రోంపేరు డ్రైనుపైన నైపను నిర్మించుట:-

పై నుదహరించిన పనికి సీలు చేసిన టెండరులు "లంప్‌సమ్" కంట్రాక్టు ఫారములలో శ్రీ విజయవాడ సర్కిల్ సూపరింటెండింగు ఇంజనీరు వారిచే వారి ఆఫీసులో 24-12-58 తేదీ సా. నాలుగు గంటల వరకు తీసుకొనబడును. మిగతా వివరములకు సూపరింటెండింగు ఇంజనీరు వారికి దరఖాస్తుచేసి తెలుసుకొనవలెను.

1.	టెండరు ఫారము ఖరీదు	రు. 10.20
2.	ప్రథమ ధరావతు	రు. 4480
3.	అదనపు ధరావతు	రు. 4480
4.	టెండరు డాక్యుమెంట్ల ధరావతు ఆఖరు తేది.	17-12-58

5 గం. లు.

సం. సి. కృష్ణారెడ్డి,
సూపరింటెండింగ్ ఇంజనీరు, విజయవాడ సర్కిల్.

శ్రీ గోవింద్ వల్లభ్ పంత్

బెంగుళూరు, డిసెంబర్ 2

దేశ వ్యవహారాల మంత్రి శ్రీ గోవింద వల్లభ్‌పంత్ ఈనెల 20వ తేదీన విమానంలో బెంగుళూరు వెళ్ళి, గ్రామ ఖద్దరు ఉత్పత్తుల ప్రదర్శనాలు ప్రారంభిస్తారు. డిసెంబర్, 21 వ తేదీన మద్రాసు నగరంలో బహిరంగ సభలోమాట్లాడతారు. గాంధీ స్మారక ఆస్పత్రికి, గ్రామ ఖద్దరు ఉత్పత్తుల ప్రదర్శనానికి ప్రారంభోత్సవం చేస్తారు.

డిసెంబర్, 26 న శ్రీ పంత్, ఢిల్లీ నుంచి విమానంలో జల్గాన్ వెళ్ళి,అక్కడి నుంచి బొంబాయి వెళ్ళి డిసెంబర్ 30 వరకూ అక్కడ వుంటారు.

ఎగువ సభలో విశ్వవిద్యాలయాల బిల్లుల ఆమోదం

హైదరాబాద్, డిసెంబర్ 4

ఆంధ్ర, వెంకటేశ్వర, ఉస్మానియా విశ్వవిద్యాలయాల బిల్లులను రాష్ట్ర ఎగువసభ నేడుఆమోదించింది.

బిల్లులపై రెండు రోజుల పాటు తీవ్రచర్చ జరిగినది. ప్రతిపాదించబడిన సవరణలలో ఐదు ఉపసంహరించబడినవి, 88 వీగిపోయినవి.

శ్రీ మాడపాటి హనుమంతరావు గారు సభకు అధ్యక్షత వహించారు.

నేడు ఎగువ సభ ఆమోదించిన బిల్లులన్నీ ఇంతకు ముందుఅసెంబ్లీ ఆమోదం పొందినవి. విద్యార్థుల ప్రయోజనాలను ప్రధానంగా భావించి విశ్వవిద్యాలయాల బిల్లులు రూపొందించబడినవని విద్యా మంత్రి శ్రీపట్టాభిరామారావు చర్చకు సమాధానంలో అన్నారు. విశ్వ విద్యాలయాలలో ఉపాధ్యాయ రాజకీయ వేత్తలకు స్థానం ఉండరాదని ఆయన అన్నారు, బిల్లును రూపొందించటంలో ఇతర విశ్వ విద్యాలయాలలోని మంచి పద్ధతులు అనుసరించబడినవనిఆయనఅన్నారు. బిల్లులను ఆమోదించినందుకు ఉభయ సభల సభ్యులకు ఆయన కృతజ్ఞత ప్రకటించారు.

వైస్‌ఛాన్సిలర్‌ను నామినేట్ చేయటం వంటి పద్ధతులవల్ల ప్రజాస్వామ్యం మట్టి గలిసినదని అంతకు ముందు ప్రతిపక్ష నాయకుడు శ్రీ మక్దూం మొహియుద్దీన్ విమర్శించారు.

మార్పులకు ఉపాధ్యాయులు గాని, విద్యార్థులుగాని, ప్రజలుగాని హర్షించటంలేదని ఆయన అన్నారు. విద్యకు సంబంధించిన ఇంత ముఖ్యమైన బిల్లు విషయంలో కూడా ప్రభుత్వం తన గౌరవ ప్రతిష్ఠలకు అంటిపెట్టుకొనటం శోచనీయమని ఆయన అన్నారు.

తెలంగాణా పద్ధతిని ఆంధ్రకు వర్తింప చేయటం ఇదే ప్రథమ సందర్భంగా కనిపిస్తున్నదని శ్రీ కాళోజీ నారాయణరావు అన్నారు.

అతిముఖ్యమైన శాసనాలను చేస్తున్నపుడు, ప్రభుత్వం మరింత విశాల దృక్పథం అలవరచు కొనటం అవసరమని శ్రీ ఎ. రామారావుగారు విజ్ఞప్తి చేశారు.

వెనుకబడిన తరగతుల వారిగా నిర్ణయించటం, విద్యార్థుల కులాన్నిబట్టి గాక, వారి ఆర్థిక స్థితిగతులను బట్టి జరగాలని శ్రీ ఎమ్. వి. శాస్త్రి విజ్ఞప్తి చేశారు.

శ్రీమతి రామసుబ్బమ్మ బిల్లులను సమర్థించారు.

శ్రీ జి. బాపనయ్య బిల్లులను విమర్శించారు.

సెనేట్ సభ్యత్వానికి ఉపాధ్యాయులను నిర్ణయించేటప్పుడైనా ఎన్నిక పద్ధతి అనుసరించబడాలని శ్రీ పి. శ్రీరామమూర్తి కోరారు.

శ్రీ జి. రాజారావు, శ్రీ వై. ఎస్. రావుగార్లు బిల్లులను వ్యతిరేకించారు.

క్రికెట్ పోటీ 'డ్రా'

బొంబాయి, డిసెంబర్ 8

ఇండియా, వెస్ట్ ఇండీస్ క్రికెట్ టీమ్స్ మధ్య ఐదు రోజులుగా సాగుతున్న మొదటి టెస్ట్‌పోటీ నేడు "డ్రా" అయినది.

విశాఖపట్టణంలో గురజాడ అప్పా రావు వర్ధంతి

విశాఖపట్నం, డిసెంబర్ 2

విశాఖ రచయితల సంఘం ఆధ్వర్యాన నవంబరు 30 న మహాకవి గురజాడ అప్పారావుగారి వర్ధంతి సభ జరిగింది.

కథా రచయితలు శ్రీ బలివాడ కాంతారావు సభకు అధ్యక్షత వహించారు. గురజాడ అప్పారావుగారు తెలుగుజాతి సుద్దీపింపజేసే విశిష్టరచనలు చేశారనీ, తెలుగు సాహిత్యంలో కొత్తబాట వేశారనీ, వారిచ్చిన వెలుగులే నేటి రచయితలకు మార్గదర్శకాలనీ తమ ప్రసంగంలో ఆయన అన్నారు.

శ్రీ యం. వి. జగన్నాథరావు గురజాడ అప్పారావుగారి రచనోద్యమంలో ఆదర్శాన్ని వివరిస్తూ "కన్యాశుల్కం" నాటకం గొప్పతనాన్ని వివరించారు.

శ్రీ కొర్లపాటి శ్రీరామమూర్తి, శ్రీ అప్పారావుకూడా ప్రసంగించారు.

శ్రీ దొడ్డుపల్లి పురుషోత్తం అప్పారావు గారిరచనల్లోనవ్వులూ భావస్వాతంత్రం తెలుగు సాహిత్యాన్ని క్రొత్త కళలతో వికసింప జేసిందనీ రాయప్రోలు వారు కొంత వరకూ నవ్యాంధ్ర సాహిత్యంలో క్రొత్త తరం చూపిన గురజాడ మహాకవి స్వేచ్ఛా సుందరమయిన రచనాధర్మాన్ని చూపించి మార్గదర్శకులయారని తెల్పారు.

ఈ జాతీయ కవి రచనలు వివిధ భారతీయ భాషలలోకి, ఆంగ్లంలోకి అనువదింప జేసి ప్రచురించడంఎంతైనా అవసరమనీ తెలుగు వారి ప్రతిభనుకాని చూపడానికి ఈ ప్రయత్నం వెంటనే జరగాలనీ అన్నారు.

దేశభక్తి ప్రపూర్ణమూ, అనంత కరుణ రసంతో సంఘ సంస్కార ప్రేరితమూ అయిన రచనలతో తెలుగు వారికి వెలుగులందిన మహాకవి గురజాడ వారనీ వారి రచనలన్నీ ముఖ్యంగా కవితా రచనలనీ, యువలోకంలో ప్రచారం పొందటం వలన మిక్కిలి ప్రయోజనం వుంటుందనీ శ్రీ మసునా చెప్పారు.

శ్రీ సున్నం వీరాంజనేయ కవి గురజాడ అప్పారావుగార్ని గూర్చి వ్రాసిన పద్యాలు చదివారు. శ్రీ యం. వి. జగన్నాథరావుగారు గురజాడ వారి దేశభక్తి గీతం గానం చేశారు. సభకు శ్రీ బొమ్మకంటి శ్రీనివాసాచార్యులు, శ్రీ అంగర సూర్యారావు, శ్రీ వసంతరావు రామకృష్ణారావు, శ్రీ ఆరిపాక సూరిబాబు, శ్రీ ఓలేటి రామకృష్ణారావు, శ్రీ వేదుల సుబ్బారావు, శ్రీ కె. యస్. యన్. బ్రహ్మం, శ్రీ వి. వి. జగన్నాథరావు, శ్రీ యన్. వి. రమణమూర్తి మున్నగు వారు వచ్చారు.

పాట్నాలో భూకంపం

తొమ్మిది రోజులలో రెండవసారి

పాట్నా, డిసెంబర్ 8

నేటి ఉదయం 8 గంటలకు సుమారు రెండు సెకండ్ల పాటు పాట్నాలో భూమి కొంచెంగా కంపించింది.

బీహార్—నేపాల్ సరిహద్దు నగరమైన రక్సాల్‌లోను, దర్భాంగా జిల్లాలో గోగర్డిహాలోను కూడా ఈ భూకంపం తాకిడి కనిపించినట్టు వార్తలు వస్తున్నాయి.

పై రెండు ప్రదేశాలలోను ప్రజలు భయంతో ఇళ్ళువదలి బయటకు పరుగెత్తటం జరిగింది. పాట్నా నగరంలో సంభవించిన చిన్న భూకంపంవల్ల ప్రజలు భయపడలేదని తెలుస్తున్నది.

ఇదేమాదిరి చిన్న భూకంపం, నవంబర్ 25వ తేదీ ఉదయాన పాట్నా, చంపరాన్, దర్భాంగా, ముజఫర్‌పూర్, పూర్ణియా జిల్లాలలో సంభవించింది.

ఈ భూకంపం తాకిడి ముజఫర్‌పూర్‌లో అధికంగా ఉన్నట్టు ఇక్కడికి వచ్చిన ఒక తంతి ద్వారా తెలుస్తున్నది.

9 రోజులలో 2 సార్లు భూకంపం సంభవించటంవల్ల ప్రజలు అమితంగా భయపడి పోయినారు.

పాట్నా, చంపరాన్, దర్భాంగా, ముజఫర్‌పూర్‌లలో ఈ భూకంపం వల్ల ప్రాణనష్టం కాని, ఆస్థినష్టం కాని సంభవించినట్టు ఇంతవరకు ఏ విధమైన వార్తా చేరలేదు.

కేరళలో కాంగ్రెసు

పి.ఎస్.పి. మధ్య ఒప్పందం

త్రివేంద్రం, డిసెంబర్ 8

రానున్న మున్సిపల్, పంచాయితీ ఎన్నికలతో ఎక్కువ మంది పోటీ చేసి ఓట్లు చీలిపోవటం అనే పరిస్థితిని తప్పించటానికి గాను కేరళలో కాంగ్రెస్, ప్రజా సోషలిస్ట్ పార్టీల మధ్య ఒప్పందం కుదిరినట్టు శాసన సభలో కాంగ్రెస్ ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి. టి. ఛాకో చెప్పిన సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది. కేరళ పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ దామోదర మీనన్, పి. ఎస్. పి. అధ్యక్షుడు శ్రీ పట్టంథానుపిళ్లేల మధ్య జరిగిన చర్చలలో నిన్నటి దినం ఈ ఒప్పందం కుదిరినట్టు శ్రీ ఛాకో అన్నారు.

ఆకాశవాణి

శనివారం, డిసెంబర్ 6, 1958

హైదరాబాద్

ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-35 కార్యక్రమ వివరణ 6-40 భక్తిరంజని 7-00 హైదరాబాదు బి వలె 7-45 సంగీత శిక్షణ 8-00 హైదరాబాద్ బి వలె 8-15 హిందీలో వార్తలు 8-30 హైదరాబాదు బి వలె 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 హైదరాబాదు బి వలె 1-30 ప్రభావతి ముష్రిఫ్ 1-50 హైదరాబాదు బి వలె 2-00 శాస్త్రీయ సంగీత్ 2-10 ఉరుదూలో వార్తలు 2-20 ప్రభావతి ముష్రిఫ్ 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 హైదరాబాదు బి వలె 6-15 "నగరవాణి" 7-00 హైదరాబాదు బి వలె 7-15 ఉరుదూలో ప్రత్యేక కార్యక్రమము 7-30 హైదరాబాదు బి వలె 7-45 పుస్తక సమీక్ష (హిందీ) 8-00 హైదరాబాదు బి వలె 8-30 రేడియో వార్తావాహిని 8-40 విరామసంగీతము 8-45 చిత్రజగత్ 9-00 హైదరాబాదు బి వలె 9-15 ఉరుదూలో వార్తలు 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

బి

42.02 మీటర్లు (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాదు ఎ వలె 7-00 తెలుగున వార్తలు 7-15 ఎమ్. సత్యవతి 7-45 హైదరాబాదు ఎ వలె 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హైదరాబాదు ఎ వలె 8-30 బాలానందం 9-00 ప్రసార సమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 రామకృష్ణ అయ్యర్ 1-00 వనితావాణి 1-30 హైదరాబాద్ ఎ వలె 1-50 తెలుగున వార్తలు 2-00 బొమ్మరిల్లు (పిల్లల కార్యక్రమము) 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.14 మీ (4988 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము, ప్రకటనలు, ధరలు, వాతావరణము 7-00 తెలుగున వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము మట్టిచెట్టుక్రింద లోకాభిరామాయణం: చేతిపనులు 7-30 వరదల నివారణ: కృష్ణ, గోదావరి(ప్రసంగము) 7-40 విరామ సంగీతము 7-45 చిత్రమ 8-00 కె. ఆర్. చంద్రశేఖర్ ప్రసంగము 8-15 ఆంధ్రప్రదేశపు జానపద గీతాలు 8-30 ప్రకటింపబడును 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 హాస్యవల్లరి 9-30 హైదరాబాద్ ఎ వలె 11-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

విజయవాడ

267.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభోదయం 6-35 ప్రసార తరంగిణి 6-40 భక్తిరంజని 7-00 తెలుగున వార్తలు 7-15 ఎమ్. సత్యవతి 7-45 సంగీత శిక్షణ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 1-00 వనితావాణి 1-30 బడేగులామ్ అలీఖాన్ 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగున వార్తలు 2-00 బొమ్మరిల్లు (పిల్లల కార్యక్రమము) 3-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము; ప్రకటనలు, ధరలు, వాతావరణము 7-0 తెలుగున వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము మట్టిచెట్టుక్రింద లోకాభిరామాయణం: చేతిపనులు 7-30 వరదల నివారణ: కృష్ణ, గోదావరి, ప్రసంగము: ఆర్. శివసుబ్రహ్మణ్యం 7-40 ఎ.ఐ.ఆర్ వాద్యబృందము 7-50వార్తా పత్రికల్ని 8-00 "విశ్వవిద్యాలయాలకు" 8-15 ఆంధ్రప్రదేశపు జానపద గీతాలు 8-30 రేడియో వార్తావాహిని 8-40 ఎమ్. సత్యవతి 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 "హాస్యవల్లరి" 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హోంమంత్రి పర్యటన

హోంశాఖామాత్యులు శ్రీ కె. వి. రంగారెడ్డిగారు డిసెంబర్ 8 వ తేదీ మ. 2 గం.కు కారులో పోలేపల్లిమీదుగా తవన్నగూడా, సూర్యాపేట, నందిగూడెం ప్రాంతాల పర్యటనకు వెళ్తారు తిరిగి వారు 9 వ. తేదీ రాత్రి 12 గంలకు నగరానికి వస్తారు.

మీరూ, మెట్రిక్ పద్ధతి

మీరు కొలిచేటప్పుడైనా సరే, అమ్మేటప్పుడైనా సరే మెట్రిక్ తూకాలు, కొలతల పద్ధతి లెక్కలు కట్టడానికి ఎంతో సులువుగా వుంటుంది.

దేశ మంతటా తూకాలు, కొలతల విషయంలో ఒకే పద్ధతి ఉన్నట్టయితే, అది వ్యాపారాభివృద్ధికే కాక, జాతీయైక్యతకు కూడా దోహదం చేస్తుంది.

1958 నం. అక్టోబరు ఒకటవ తేదీనుండి వివిధ రాష్ట్రాలలోని ప్రత్యేకంగా పేర్కొనబడిన కొన్ని ప్రాంతాలలోనూ, కొన్ని పరిశ్రమలలోనూ మెట్రిక్ పద్ధతి తూకాలు, కొలతలు అమలుజరిపే కార్యక్రమం చట్టబద్ధ మయింది. ఈ పద్ధతి క్రమంగా దశల వారీగా దేశమంతటికీ వర్తింపబడుతుంది.

వ్యాపార తూకాలు ఈ క్రింది విధంగా వుంటాయి

పోత ఇనుము తూకాలు			ఇత్తడి/కంచు తూకాలు					
			కడ్డీలు మాత్రం		సామానులు, కడ్డీలు			
కిలోగ్రాము		గ్రాము	కిలోగ్రాము		కిలోగ్రాము	గ్రాము		
50	5	500	20	5	1	500	50	5
20	2	200	10	2		200	20	2
10	1	100				100	10	1

1 కిలోగ్రాము = 1,000 గ్రాములు = 86 తులాలు

మెట్రిక్ పద్ధతి

అంతటా ఒకే పద్ధతి ఎంతో సులభమైనది

భారత ప్రభుత్వంవారిచే జారీచేయబడినది.

DA 58/320 TG

నేడు మ॥ 2-30 గంటలకు మ్యాటినీతో ప్రారంభం!

అనుపమ వారి

అత్తా ఒకింటి కోడలే

నటీనటులు: జగ్గయ్య, రమణమూర్తి, రమణారెడ్డి, పెరుమాళ్లు, చదలవాడ, సూర్యకాంతం, గిరిజ, ప్రమీల, లక్ష్మీకాంతం, హేమలత, సీత

రాహత్ మహల్ ముషీరాబాద్
ఆటల సమయాలు: 2-15, 6-00, 9-50

(Cima) - పూరా రిలీజ్ -

పర్వతశ్రేణిలో కైలాసపర్వతము పెద్దది



పెన్నులలో

సుదీర్ఘమైన వ్రాతలకు
మీ విలువైన వ్రాతలకు

మాంట్‌కైలాస్

యిరిడియం పాయింట్లుగల 14 CT బంగారు పాళీలు అమర్చబడినవి

పి బంట్లు

రాబీ లండ్ రో
20, సుబ్బరామచెట్టి వీధి
మద్రాసు-1

పెన్-ఇండియా
10/75, పార్క్‌రోడ్
విజయవాడ-1

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

టెండరు నోటీసు

దిగువ పేర్కొన్న పనికి అర్హులైన రిజిస్టర్డ్ కంట్రాక్టర్ల వద్దనుండి సీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి

వ. సం.	వివరములు	కంట్రాక్టు మొత్తం	ప్రొజెక్టు చలానా రూపంలో బయానా ధనం	పరిపూర్తి చేయవలసిన కాలపరిమితి	టెండర్లు స్వీకరించు తుది గడువు
1.	మహబూబ్‌నగర్ జిల్లాలో ఆర్. డి. యస్, మెయిన్ కాలువ 42 వ మైలులో 2203 వైపు వద్ద ఆర్. సి. సి. ఆక్విడక్ట్ నిర్మాణం.	మూ. 3, 40,000	8,500	1959 జూన్ 15 వ తేదీ	1958 డిసెంబర్ 15 వ తేదీ సా. 3 గం. లు

గమనిక:— 1. కంట్రాక్టు పద్ధతి - పూర్తి కంట్రాక్టు
2. టెండరు పత్రములు, యితర వివరములు 5-12-58 తేదీ నుండి ఆఫీసు పనిచేయు వేళలలో పి. డబ్ల్యు. డి. సూపరింటెండింగ్ ఇంజనీరు టి. ఐ. పి. కార్యాలయమునుండి పొందవచ్చును.

సం. సూపరింటెండింగ్ ఇంజనీరు
తెలంగాణా ఇరిగేషన్ ప్రాజెక్టుల సర్కిల్.

జయప్రదమైన 8వ సంయుక్త వారం!

బాసు చిత్రమందిర్ వారి

సవేరా

అశోక్‌కుమార్, మీనాకుమారి, బిపిన్‌గుప్త, కమ్మా

రాయల్ నేటి నుంచి చిత్ర
హైదరాబాద్ సికిందరాబాద్
ఆటల సమయాలు: 3-30, 6-30, 9-30

(Trupix) —శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్—

ఎరువుల ఫ్యాక్టరీ స్థాపన

(1వ పేజీ తరువాయి)

ఒత్తిడి చేస్తున్నది. ఈ ఫ్యాక్టరీని కొత్త గూడెంలోగాని, విజయవాడలో గాని స్థాపించవచ్చు. ఆ ప్రదేశాలలో కావలసిన సౌకర్యాలన్నీ, విద్యుచ్ఛక్తి, నీరు, భూమి లభ్యమవుతవి. ఐనప్పటికీ తాము స్థాపించదలుస్తున్న రెండు ఎరువుల ఫ్యాక్టరీలను, రూర్ కేలా, నంగల్ లలో స్థాపించవలుస్తున్నది. ఈ ఫ్యాక్టరీలు ద్వితీయ పంచవర్ష ప్రణాళికలోనే వస్తవి. తృతీయ పంచవర్షప్రణాళిక కాలంలో రాష్ట్రంలో ఇట్టి ఫ్యాక్టరీని స్థాపించవీలవుతుందని రాష్ట్ర ప్రభుత్వం ఆశిస్తున్నది. ఇకనుక మనం ఇంకా ఎట్లు కనిపెట్టుకొని ఉండాలి" అని అన్నారు.

సహకార పద్ధతిపై ఇట్టి ఫ్యాక్టరీని స్థాపించ వీలవుతుందా? అని శ్రీ నాగిరెడ్డి ప్రశ్నించగా "సహకార పద్ధతిపై ఫ్యాక్టరీని స్థాపించినట్లయితే ప్రభుత్వం నాలుగయిదుకోట్ల రూపాయలు ఇస్తుంది. ప్రతివాడు, చిన్ని చిన్న రయితులు గూడా ఇట్టి సహకార సంస్థలో వాటాలు పుచ్చుకోవాలని నేను వాంఛిస్తున్నాను" అని ముఖ్యమంత్రి అన్నారు.

ప్రభుత్వ వ్యవహారాల్లో తెలుగు ఉపయోగం

ముఖ్య మంత్రి, శ్రీ కాసిరెడ్డి (కమ్యూనిస్టు) ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రభుత్వ వ్యవహారాల్లో తెలుగు ఉపయోగించాలని వివిధ శాఖల అధిపతులను ఆదేశించే సూచన యేదీ ప్రభుత్వ పరిశీలనలో లేదని తెలిపారు. తెలుగులో ఉత్తర ప్రత్యుత్తరాలు జరపాలని కలెక్టర్లనైనా కోరవచ్చునని శ్రీ నాగిరెడ్డి సూచించగా అలా కోరడానికి ముఖ్య మంత్రి నిరాకరించారు. ఈ దళలో పరిపాలనకు సంబంధించిన వ్యవహారాల్లో తెలుగును ప్రవేశపెట్టినట్లయితే కొన్ని చిక్కులు కలుగుతవని ముఖ్యమంత్రి అన్నారు. కొన్ని సాంకేతిక సంబంధమైన చిక్కులు, మైనారిటీలు మొదలైనవి లేకపోవడం వల్ల కలిగే చిక్కులు, పారిభాషిక పదాలకు తెలుగులో సరియైన పదాలు లేకపోవడం వల్ల గూడా చిక్కులు యేర్పడవని ముఖ్యమంత్రి అన్నారు.

పాపికొండలనుండి కాలువ

గోదావరి దిగువడమజన్‌లోని పాపికొండలలో కలపకుగాను చెట్లుకొట్టే పథకం ఒకటి అప్పుడు అమలుపరచబడుతున్నదని సాగునీటి పారుదల శాఖా మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిగారు సభవారికి తెలియజేశారు. సంవత్సరానికి 50 ఎకరాల చొప్పున ఇది సాగుతున్నదని అన్నారు.

ఓషధులకోసం అన్వేషణ

బొంబాయి మందుల ఉత్పత్తిదార్లు కొందరు ఓషధుల కోసం తిరుపతి, శ్రీశైలం కొండలు సర్వే చేస్తున్నారని శ్రీ తిమ్మారెడ్డి, శ్రీ కాసిరెడ్డి ప్రశ్నకు సమాధానమిస్తూ తెలిపారు ఈ సర్వే ఫలితాలుఇంకా తెలియలేదని అన్నారు

జిల్లాబోర్డు స్పెషల్ ఆఫీసర్ల కాలపరిమితి

(1వ పేజీ తరువాయి)

మయిపోయే 22 గ్రామాలలోని ప్రజలకు పునరావాస సౌకర్యాలను కలిగించే విషయంలో ప్రభుత్వం తగిన శ్రద్ధ వహించవలసి ఉంటుందని, ప్రభుత్వ నిర్ణయం ప్రకారం ఏదో కొంత పరిహారాన్ని వారికి ఇచ్చి ఇళ్ళూ వాకిళ్ళూ వదిలి పొమ్మనటం భావ్యం కాదని, ఆ పరిహారం న్యాయసమ్మతమైనదిగా ఉండాలని అన్నారు.

అనంతరం కాంగ్రెస్ సభ్యుడు శ్రీ సిద్ధారెడ్డి మాట్లాడుతూ జలమయం కాబోయే 22 గ్రామాల విషయం పరిశీలించేటప్పుడు, నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణం ద్వారా 30 లక్షల ఎకరాల భూమిని సాగు చేయటం వల్ల కలిగే ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకోవాలని కోరారు.

చర్చకు సమాధానమిస్తూ మంత్రి నరసింగరావుగారు, ఈ బిల్లు ముఖ్యోద్దేశం నష్టపరిహారానికి సంబంధించినది కాదని, నిర్వాసులకు పునరావాసాన్ని కల్పించటానికి న్యాయసూత్రాలు కొన్ని ఉన్నాయని, వాటిని గురించి విచారించటానికి ప్రత్యేకంగా ఒక కలెక్టర్ నియమింపబడి ఉన్నారని తెలియ పరిచారు.

పై బిల్లుకు కొన్ని సవరణలు ప్రతిపాదింప బడినాయి. అనంతరం బిల్లు అధికమైన మెజారిటీతో ఆమోదింపబడినది.

అనంతరం స్పెషల్ ఆఫీసర్ల అధికార కాల పరిమితిని పొడిగించేటందుకు ఉద్దేశింప బడిన బిల్లును స్థానిక స్వపరిపాలనశాఖమంత్రి శ్రీ సంజీవయ్యగారు ప్రతిపాదించారు.

"1958లో ఆంధ్ర ప్రాంతంలోని జిల్లాబోర్డులకు స్పెషల్ ఆఫీసర్లు నియమింపబడినారు. వారి అధికార కాలపరిమితి 1958 డిసెంబర్ 10వ తేదీతో ముగిసిపోతుంది. జిల్లా బోర్డులను ఎలా పునర్వ్యవస్థీకరించాలి అన్న విషయాన్ని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. ఈలోగా కేంద్ర ప్రభుత్వంచే నెలకొల్పబడిన బల్వంతరాయ్ సంఘం ఆ విషయాన్నే పరిశీలించి, జిల్లాబోర్డుల స్థానంలో చిన్న చిన్న సంస్థలను నెలకొల్పటం సమంజసమని, దానివల్ల గ్రామీణ స్థానికాధికారులు జాతీయాభివృద్ధి పథకాలలో పాల్గొనే అవకాశం లభిస్తుందని సూచించటం జరిగింది. వారి సూచనల ప్రకారం శాసనం తయారుకావటానికి కొంతకాలం పడుతుంది. ఈలోగా స్పెషల్ ఆఫీసర్ల కాల పరిమితిని పొడిగించటానికే బిల్లు ఉద్దేశింపబడినది." అని మంత్రి సంజీవయ్యగారు తెలిపారు.

అధికార కాలపరిమితిని ఒక సంవత్సరం దాకా పొడిగించటాన్ని ప్రతిపక్ష సభ్యులు తీవ్రంగా ఖండించారు. గ్రామాలలోని రోడ్లు, పాఠశాలలు, వైద్యాలయాలు పాడుకావటానికి గత 6 సంవత్సరాలుగా ఆ అధికారులే కారకులని విమర్శించారు. జిల్లా స్థాయిలో గత 6 ఏళ్ళుగా ప్రజాస్వామిక పరిపాలన లేకుండా చేయబడినది, వెంటనే కొత్త బిల్లును ప్రవేశపెట్టి స్పెషల్ ఆఫీసర్ల పాలనకు స్వస్తి చెప్పటం అవసరమని వారు సూచించారు

1959 మే 15 వ తేదీ వరకు మాత్రమే కాలపరిమితి పొడిగించాలని సోషలిస్టు సభ్యుడు శ్రీ కె. రామారావు సవరణను ప్రతిపాదించారు. అది ఓటుకు పెట్టబడి వీగిపోయింది.

అనంతరం ఏ విధమైన చర్చను జరపకుండా బిల్లు మూడవ రీడింగ్ పూర్తి చేయబడి ఆమోదింప బడినది.

అధికారభాషగా తెలుగు

(1 వ పేజీ తరువాయి)

దేశంలో దేశీయభాషలు మతం ద్వారా అభివృద్ధి చెందినాయనీ, ఇప్పుడవి రాజకీయాల ద్వారా అభివృద్ధి చెందవలసి ఉన్నవనీ కూడా ఆయన ఆ సందర్భంలో అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"తెలుగులో అమితమైన పదజాలం ఉన్నది. భారత దేశంలో శాస్త్రాలను, వైద్యాన్ని, సాంకేతిక విద్యలను అభివృద్ధి పరచటానికి తగిన భాష తెలుగేనని పాశ్చాత్య విజ్ఞానవేత్త లెందరో ఉద్ఘాటించారు.

"అధికారభాషగా తెలుగు ప్రవేశపెట్టబడక పోవటానికి పైపురైటర్లు లేకపోవటమన్నది ఒక పెద్ద కారణం కానే కాదని నా దృఢాభిప్రాయం."

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ జె. ఆనందరావు పై తీర్మానాన్ని బలపరిచాడు. ఆయన మాట్లాడుతూ, తెలుగు ఎంత త్వరగా అధికారభాష చేయబడితే అంత మంచిదన్నాడు. దేశాభివృద్ధికి ఇంగ్లీషుభాష అవసరమనే వాదాన్ని ఆయన తీవ్రంగా విమర్శించాడు. ఇంగ్లీషు భాషా సహాయం లేకుండానే ప్రపంచంలో ఎన్నో దేశాలు అభివృద్ధి పొందినాయని తెలియపరిచాడు.

అనంతరం సోషలిస్టు సభ్యుడు శ్రీ రత్నసభాపతి తీర్మానాన్ని సమర్థిస్తూ ప్రసంగించాడు. ఆయన ఇలా అన్నాడు:

"దేశ పరిపాలనా వ్యవహారాలకు హిందీని, రాష్ట్ర వ్యవహారాలకు ప్రాంతీయ భాషలను క్రమక్రమంగా ప్రవేశపెట్టాలని మన రాజ్యాంగ నిబంధనావళిలో ఉన్నా ఆ విషయంలో తగినంత కృషి జరగటం లేదు. రాష్ట్ర భాషను అధికార భాష చేసినప్పుడే ప్రజాస్వామ్యం విజయవంతం అవుతుంది. మన రాష్ట్రంలో ఇంగ్లీషు వచ్చిన వాళ్ళు నూటికి ఒకరు ఉంటే ఎక్కువ. దీన్ని బట్టి నూటికి 99 మంది పైగా పరిపాలనతో సన్నిహిత సంబంధం లేకుండా చేయబడుతున్నారని తెలిపోతోంది."

అనంతరం కాంగ్రెస్ సభ్యుడు శ్రీ పి. రాజగోపాలనాయుడు మాట్లాడుతూ, తెలుగును అధికార భాషచేయటం కాదనేవారు ఎవరూలేరని, కాకపోతే దాన్ని వెంటనే ప్రవేశపెట్టడం సుఖప్రదమా అన్నదే ప్రశ్న అని అన్నారు.

ఆ తరువాత మరొక కాంగ్రెస్ సభ్యుడు శ్రీ వి. కె. నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ఆంధ్రేతరులు కూడా తెలుగు భాషను నేర్చుకునే వరకు తెలుగు అధికార భాష చేయబడకుండా ఉండటం మంచిదన్నారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఎస్. వి. కె. ప్రసాద్ తెలుగును అధికారభాష చేయటానికి ముందు అది తాలూకా జిల్లాల స్థాయిలో ప్రవేశ పెట్టబడటం అవసరమన్న అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

తరువాత స్వతంత్ర సభ్యుడు శ్రీ ఆర్. వి. రామకృష్ణరాజుగారు ప్రసంగిస్తూ, ప్రాంతీయ భాష అధికారభాష కానంతవరకు భాషా ప్రాతిపదికమీద ఏర్పాటయిన రాష్ట్రాల ఆశయం ఏ విధంగా సిద్ధిస్తుంది? అని ప్రశ్నించారు

ముఖ్యమంత్రి వాగ్దానం చేసినట్టుగా, ఈ విషయాన్ని పరిశీలించటానికి ఒక ప్రత్యేక కార్యకారిణి కాకుండా, ఒక సంఘాన్ని నియమించటం బాగుంటుందనీ సూచించారు.

ఇంగ్లీషు భాష స్థానంలో తెలుగును ప్రవేశపెట్టాలని, అప్పుడుగాని, దాన్ని అధికార భాష చేయరాదని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఎం. రాజేశ్వరరావుగారు అన్నారు.

తీర్మానంపై చర్చ పూర్తికాకముందే సమావేశం వాయిదా వేయబడినది.

చెన్నారెడ్డి ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

జార్జ్ చెన్నారెడ్డి నేడొక పత్రికా ప్రకటన చేశారు.

అధికారపక్షం ఏదైనా చేయదగిన పనులు చేస్తే తప్పులను సరిదిద్దుకొనటానికి పార్టీలోనే ప్రయత్నాలు జరగాలని శ్రీ అల్లూరి చేసిన సూచనను ప్రస్తావించి, పరిస్థితి చక్కబడటానికి అనుసరించాలని ఉన్న అన్ని మార్గాలను అవలంబించామని డాక్టర్ చెన్నారెడ్డి పేర్కొన్నారు. ఇప్పుడిక పరిస్థితులు త్వరితగతిని విషమిస్తున్నాయనీ, ప్రజాస్వామ్యమే ప్రమాదంలో పడినదనీ, తమ చర్య అనివార్యమైనదనీ, అందువల్ల నేటి స్థితికి బాధ్యులు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, శ్రీ సంజీవరెడ్డి గారలేనని శ్రీ చెన్నారెడ్డి తన ప్రకటనలో పేర్కొన్నారు. "పార్టీ వ్యవహారాలకు, పరిపాలన వ్యవహారాలకు సంబంధించి అధిష్ఠానవర్గంతో పెక్కుసార్లు సంప్రతించటం జరిగినది. ఇకదాచవలసిన దేమీ లేదు. శ్రీ మొరార్జీదేశాయ్ సమక్షంలో జరగవలసిన చర్చలను కూడా ముఖ్యమంత్రిగారే తప్పించారు" అని శ్రీ చెన్నారెడ్డి తన ప్రకటనలో విమర్శించారు.

క్రమశిక్షణా రాహిత్యం విషయంపై శ్రీ చెన్నారెడ్డి ఇలా ప్రకటించారు: "శ్రీ సంజీవరెడ్డివర్గంవారే క్రమశిక్షణకు విరుద్ధంగా ప్రవర్తించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. కాంగ్రెస్‌ను వ్యతిరేకిస్తున్న అభ్యర్థులను వీరు సమర్థించిన సందర్భాలు కూడా ఉన్నాయి. కాంగ్రెస్ కార్యదర్శిగా నియమించబడినప్పటికీ శ్రీ సత్యనారాయణ రాజుగారు, రాష్ట్ర రాజకీయాలకు సంబంధించి ఫాసిస్ట్, ప్రజాస్వామ్య విరుద్ధమోర్గాల ద్వారా వ్యతిరేక వర్గాన్ని అణచటానికి, ముఖాతత్వానికి కారకులైనారు. ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నిక సమయంలో స్వయంగా ప్రమేయం పెట్టుకుని ముఖా మనిషిని ఎన్నిక చేయించటం ఇందుకు ఉదాహరణగా పేర్కొనవచ్చును.

ప్రభుత్వ ధనం దుర్వినియోగం

హైదరాబాద్ ప్రభుత్వ కాలంలో ఒక ఉద్యోగి సాగించిన దోపిడి

హైదరాబాదు, డిసెంబరు 3

ప్రభుత్వ ద్రవ్యం విస్తారంగా దుర్వినియోగం చేయబడినట్లు, ప్రభుత్వానికి కొక్కం చాలా నష్టమైనట్లు 1956-57 హైదరాబాదు ప్రభుత్వ అపోపిటియేషన్ లెక్కల మూలకంగానూ, ఆడిట్ నివేదిక మూలకంగానూ తెలియ వస్తున్నది.

పూర్వ హైదరాబాదు ప్రభుత్వానికి సంబంధించిన ఈ లెక్కలను, ఆడిట్ నివేదికను ఆర్థిక శాఖ మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డిగారు రాష్ట్ర అసెంబ్లీ బల్లపై ఉంచారు.

ఒక తహసీల్ ఆఫీసులో పేష్కార్‌గాను, సబ్రాహి పేష్కార్‌గాను పని చేసిన ఒక ఉద్యోగి 1951 డిసెంబరు 25 తేదీ నుంచీ, 1953 మే వరకు మొత్తం రూ 5,98,889 ప్రభుత్వ ద్రవ్యాన్ని దుర్వినియోగం చేశాడు. పటేలు, పట్వారీలు చెల్లించిన కిస్తును అతడు జమ కట్టలేదు. పుస్తకాల లోనూ, చాలాన్నల లోనూ తప్పుడు వ్రాతను వ్రాసి ద్రవ్యాన్ని అపహరించాడు.

ఈ ఉద్యోగిని ప్రాసిక్యూట్ చేసి 20 ఏళ్లు కఠిన శిక్షవిధించారు. 16,500 రూ జరిమానా విధించారు. జరిమానా చెల్లించక పోతే ఇంకా 7 ఏండ్లశిక్షను అనుభవించాలి. రెవెన్యూ అధికారులు అతని భార్య తాలూకు 8 ఇళ్ళను జప్తుచేశారు. ఈమె భర్తకు జామీనుగా ఉండటం జరిగింది. ఈ ఇళ్లు 30,675 రూపాయలకు వేలం వేయబడినవి. 74,143 కల్దార్ రూపాయలు ఖమ్మత్ చేసి ముద్దాయి ఆస్తిని జప్తు చేయడానికి కోర్టులో సివిల్ సూటు దాఖలుచేశారు ఆ కేసువిచారణలో ఉన్నది

పోలీసులు తమ విచారణలో తహసీలులోని యితర ఉద్యోగులు హైదరాబాదు స్టేట్ బ్యాంకు, కలెక్టరేట్ ఉద్యోగులు ఈ ద్రవ్యాపహరణకు ఎంతవరకు కారకులనే విషయాన్ని గూడా అంచనా వేశారు. ఈ విచారణ ఫలితాలు 1956 మెనాచీ ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి.

సరియైన పద్ధతులను అవలంభించక పోవడంవల్లనూ, పై అధికారులు అజమాయిషీ చేయకపోవడంవల్లనూ ఈ అధికారి చాలాకాలం ప్రభుత్వ ద్రవ్యాన్ని విస్తారంగా దుర్వినియోగం చేయగలిగాడు.

పోలీసు చర్య సమయాన జరిగిన అల్లరులలో వివిధ బ్రెజరీలలోనూ 3, 79, 868 రూపాయలు లూటీ చేయబడినట్లు స్టాంపుల తాలూకు డబ్బు రూ 9,409 నష్టమైనట్లు గూడా నివేదికవల్ల తెలుస్తున్నది. ఈ మొత్తాలను రద్దు చేయడమైనది. సబ్‌ట్రెజరీ ఉద్యోగి ఒకడు రూ 3, 384 అపహరించాడు. మరొక సందర్భంలో రూ 15, 373 దుర్వినియోగం చేయబడింది.

ఇండియా, మలయాల మధ్య మైత్రికి నిదర్శనం

కౌలాలంపూర్, డిసెంబర్ 3

భారత రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ కౌలాలంపూర్ పర్యటనలో ఉభయ దేశాల మధ్య స్నేహ సంబంధాలకు నిదర్శనమని మలయా రాజు అబ్దుల్ రహమాన్ నేడు అన్నారు.

జీవిత భీమా కార్పొరేషన్ పెట్టుబడి విధానం

రాజ్యసభ చర్చ

న్యూఢిల్లీ, డిసెంబర్ 3

జీవిత భీమా కార్పొరేషన్ పెట్టుబడి విధానంపై రాజ్యసభ, ఈ రోజున మూడుగంటలసేపు చర్చ జరిపింది.

చర్చకుసమాధానమిస్తూఆర్థిక మంత్రి శ్రీ మోరార్జీ దేశాయ్ కార్పొరేషన్ ఒక ప్రణాళిక ననుసరించి పెట్టుబడులు పెడుతుందని, ఈ విషయంలో ప్రభుత్వ విధానం ఎంతో సుస్పష్టంగా ఉన్నదని అన్నారు.

ఆయుర్వేదాశ్రమ వజ్రోత్సవం

మైసూర్ గవర్నర్ అధ్యక్షతన

మద్రాస్, డిసెంబర్ 4

పండిట్ డి. గోపాలాచార్యులవారి ఆయుర్వేదాశ్రమం వజ్రోత్సవం డిసెంబర్ 6 వ తేదీన మద్రాసు టి. నగర్‌లోని ఆయుర్వేదాశ్రమం భవనంలో జరుగుతుంది.

పై ఉత్సవ సమావేశానికి, మైసూర్ గవర్నర్ శ్రీ జయచామరాజ వడయార్ అధ్యక్షత వహిస్తారు.

టెండరు నోటీసు

పబ్లిక్‌వర్క్స్ డిపార్టుమెంటు-ఆంధ్ర ప్రదేశ్

1. ఈ దిగువ ఉదహరించిన పనులకు గాను సీలు వేసిన టెండర్లు నాగార్జున సాగర్ కుడికాలువ సర్కిల్ సూపరింటెండింగు ఇంజనీరు వారిచే-హిల్ కాలనీ విజయపురి నార్తు వారి ఆఫీసు యందు ది. 16-12-58 సాయంత్రం 4 గంటల వరకు తీసుకొనబడును.

వ.నెం.	పని పేరు	ఎర్నెస్టుమనీ డిపాజిటు	సెక్యూరిటీ డిపాజిటు	కాలపరిమితి
1.	నాగార్జున సాగర్ కుడి కాలువ మైల్ 5/4 నుండి 6/7 వరకు త్రవ్వుట	10000	10000	12 మాసములు
2.	" 5/7 నుండి 6/2 వరకు	10000	10000	12 మాసములు

2. టెండరు ఫారముల ఖరీదు సేల్సు టాక్సుతో సహా రు. 8.16 లు-ఎనిమిది రూపాయల పదునారు నయా పైసలు.
3. టెండరు ఫారములకు దరఖాస్తు 8-12-58 లోపుగా పంపవలయును.
4. టెండరు ఫారములు ది. 9-12-58 తరువాత ఇవ్వబడును.
5. కంట్రాక్టు ఫారము-లంప్సం.
6. టెండరు ఫారముల ఖరీదు పే అండ్ అక్కౌంట్సు ఆఫీసరు నెం. 3 విజయపురి నార్తు వారి పేర చెల్లించి సదరు డ్రాఫ్టు టెండర్ ఫారముల దరఖాస్తులతో పంపవలయును.

సం. ఎం. ఎ. రహమాన్,
సూపరింటెండింగు ఇంజనీరు

Printed and Published by Srimati Sita Yudhvir at Vir Milap Pres, Mukarramjahi Road, Hyderabad.
Editor: K S. Subrahmanyam

విజయవంతమైన 8 వ సంయుక్త వారం!

ప్రతి కుటుంబానికి ఒక చక్కని సందేశాన్నందించే
వినోదాత్మక సాంఘిక చిత్రం
సంగీతా ప్రొడక్షన్స్ వారి

ఇంటిగుట్టు

నటీనటులు: సావిత్రి, ఎన్. టి. రామారావు, రేలంగి, రాజసులోచన, పుష్పవల్లి, ఆర్. నాగేశ్వరరావు, గుమ్మడి, సూర్యకాంతం, మహంకాళి వెంకయ్య
దర్శకత్వం: వేదాంతం సంగీతం ఎమ్. ఎస్. ప్రకాష్

ఆటల సమయాలు: 2-15, 6-00, 9-30

దిల్‌షాద్ హైదరాబాద్ | ప్యారడైజ్ సికిందరాబాద్ | మార్కండేయ వరంగల్
(TRUPIX) — చమ్రియా రిలీజ్ —

నేడు 2-15 గం॥ మ్యాటినీతో ప్రారంభం

పురజనుల కోరికపై తిరిగి ప్రదర్శింపబడుచున్నది
విజయ ప్రొడక్షన్స్ వారి ఉత్తమ పౌరాణిక చిత్రం

మాయాబజార్

(పూర్తి రంగుల తెలుగు చిత్రం)

సావిత్రి, ఎన్. టి. రామారావు, నాగేశ్వరరావు, గుమ్మడి, ఎస్. వి. రంగారావు, రేలంగి, సంధ్య, సూర్యకాంతం, రమణారెడ్డి, ఆర్. నాగేశ్వరరావు

సాగర్ టాకీసు హైదరాబాద్
—విజయరిలీజ్—
(TRUPIX)

4వ దిగ్విజయ సంయుక్త వారం!

ప్రేమకై సర్వస్వాన్ని త్యాగం చేసిన ఒక ఉత్తమ ఇల్లాలి గాథ
దుర్గా ఫిలింస్ వారి

పతిభక్తి

సావిత్రి, శివాజీ గణేశన్, జెమినీ గణేశన్, చంద్రబాబు, నాగయ్య

దీపక్ మహల్ హైదరాబాద్ | రాజేశ్వర్ సికిందరాబాద్
ఆటలసమయాలు: 2-00, 5-45, 9-30 ఆటలసమయాలు: 2-30, 6-15, 9-30

రాజరాజేశ్వరి వరంగల్ | రమేష్ నిజామాబాద్ | ప్రభాత్ ఖమ్మం | రాధాకృష్ణ మహబూబ్‌నగర్
(Trupix) — నవయుగ రిలీజ్—

To Night AT PLAZA
Secunderabad
Phone No: 6555
పురజనుల కోరికపై డిశంబరు 7, ఆదివారం వరకు పొడిగించబడినది

"రోడాన్"
ప్లాజా
సికిందరాబాద్
(Cima)

* నేడే బ్రహ్మాండమైన విడుదల! *

హోమీవాడియా సమర్పించు

జింబో (హిందీ)

చిత్ర, అజాద్ (జింబోగా), కృష్ణకుమారి, అదలస్ దేవ్, బి. ఎమ్. వ్యాస్, పెడ్రో (వానరం).

నిర్మాత, దర్శకుడు	సంగీతం	పాటలు	మాటలు	స్పెషల్ ఎఫెక్ట్స్
హోమీవాడియా	చిత్రగుప్త	మజరూహ్	చాంద్ పండిట్	బాబూభాయ్ మిస్త్రీ

ప్రభాత్ హైదరాబాద్
నేడు, రేపు, ఎల్లుండి 4 ఆటలు: 12-00, 3-15, 6-15, 9-30
సోమవారం నుంచి 3 ఆటలు: 3-15, 6-15, 9-30

అలంకార్ సికిందరాబాద్
నేడు, రేపు 3 ఆటలు: 3-15, 6-15, 9-30
ఆదివారంనాడు 4 ఆటలు: 12-00, 3-15, 6-15, 9-30

అడ్వాన్సు బుకింగ్ రెండు థియేటర్లలో ప్రతిరోజు పగలు 10 గంటల నుంచి 1-00 గంటవరకు గలదు
— ఫ్రీ పాసులు ఎంతమాత్రం చెల్లనేరవు — మొదటి రెండు వారాలు స్త్రీలకు ప్రత్యేక స్థానాలేదు

ఇంకా: బెంగుళూరు సిటీ-మెజిస్టిక్, బెంగుళూరు కంటోన్మెంట్-రూఫ్ మహల్, మైసూరు-ప్రభాత్ చామరాజపురం-అశోక షిమోగా-శ్రీకృష్ణ

హిందీ, తెలుగు వెర్షన్లకు హక్కుదార్లు: చిత్ర డిస్ట్రిబ్యూటర్స్, సికిందరాబాద్, విజయవాడ.